VISALAANDHRA Phone No 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704900

సంపుటి 26 సంచిక 208 | విజయవాడ 23—11—76 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

అశరీరవాణి అజ్ఞపై ఆలుబిడ్డల వధ

న్యూఢిల్లీ, నవంబరు 22

ఒక అశరీరవాణి అజ్ఞాపించడంచేత పాకిస్తాన్‌లోని బార్‌బెల్లాకు చెందిన 40 సంవత్సరాల వ్యక్తి మహమ్మద్ యాకూబ్ తన భార్యను, ముగ్గురు పిల్లలను వధించి ఆదేవతకు బలి ఇచ్చాడు.

ఆ తర్వాత మృతి చెందినవారి మధ్య రక్తపు మరుగుల్లో 'పాక వశ్యం'తో అతను పడివుంటగా పోలీసులు అరెస్టుచేశారు.

ఈ వ్యక్తికి రెండు సంవత్సరాల నుండి 'ఫిట్స్' వస్తున్నాయని పోలీసులు తెలియచేసారు.

పాఠశాలల పని దినాల హెచ్చింపు త్వరలో ఉపసంహరణ

విద్యామంత్రి హామీ

హైద్రాబాదు, నవంబరు 22

ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల అదనపు పనికాలం, అదనపు పని రోజులు హెచ్చింపు ఉత్తర్వులను తిరిగి త్వరలో ఉపసంహరించడానికి విద్యాశాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు నేడిక్కడ హామీ ఇచ్చారు.

వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధనకు, విద్యార్థులను పెంచడానికి ఉద్దేశించి పాఠశాల పనికాలాన్ని అదనంగా ఒకగంట, సంవత్సరంలో పాఠశాల పని రోజుల సంఖ్యను కూడా హెచ్చిస్తూ ప్రభుత్వం విద్యా సంవత్సరం ఆరంభంలో ఉత్తర్వులను జారీచేసింది.

ప్రభుత్వ నిర్ణయం ఆచరణలో ఇబ్బందులకే కాకుండా, పై పత్యం కూడా చెందిందని శాసనమండలి సభ్యులు శ్రీ సి.రామచంద్రయ్య విద్యామంత్రిని కలుసుకొని వివరించిన సందర్భంగా ఉత్తర్వులను ఉపసంహరించడానికి హామీ యిచ్చినట్లు ఆయన తెలిపారు.

బస్సులు ఢీకొని 7 గురు మృతి

ఆగ్రా, నవంబరు 22

నిన్న ఇక్కడినుండి 25 కిలోమీటర్ల దూరంలోని మథుర జిల్లా సాదాబాద్ తహశీల్‌కు చెందిన బరాస్ గ్రామ సమీపంలో రెండు బస్సులు ఢీకొన్న పరిణామంగా ఒక మహిళతోసహా 7 గురు మరణించారు. మరో 40 మంది గాయపడ్డారు. అందులో కొందరి పరిస్థితి తీవ్రంగా వుంది.

దమ్ముల్గామ్‌లో నూనె

ఎ.ఐ.సి.సి.లో ప్రధాని ప్రకటన

జవహర్‌నగర్, నవంబరు 22

అస్సాంలోని దమ్ముల్గామ్‌లో నూనె లభ్యమైందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంత్రం ఎ. ఐ. సి. సి. లో హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

నాగాలాండ్‌లోని బొర్‌హోలాలో కూడా నూనె లభ్యమైందని పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి. మాలవీయా చెప్పారని ప్రధాని వెల్లడించారు.

ఇక్కడి రాజభవన్‌లో గవర్నర్ యల్. పి. సింగ్ యీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు.

ముఖ్యమంత్రి సంగ్మాతోబాటుగా 4 గురు కాబినెట్ మంత్రులు (వీరిలో కొత్తగా నియమించిన మహమ్‌సింగ్ పున్నారు.) ముగ్గురు సహాయ మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.

క్యాబినెట్ మంత్రులలో శ్రీ యు తులు మహమ్‌సింగ్, ఎడ్విన్‌గ్‌పన్‌బరే, సంట్ పోర్టు మరక్, గ్రోహన్‌సింగ్ మరక్‌లు వున్నారు.

సహాయ మంత్రులలో శ్రీ యుతులు కీదర్ మచ్యాయిరంగ్, సెల్సెంగ్ మరక్, ఛ్లామింగ్ హాలమ్‌లున్నారు.

మేఘాలయలో కాంగ్రెస్ మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

షిల్లాంగ్, నవంబరు 22

నేటి ఉదయం మేఘాలయలో కెప్టెన్ విలియం సంగ్మా నాయకత్వాన 8 మంది సభ్యులతో నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. మేఘాలయ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి పూర్తి స్థాయిలో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పాటు గావడం ఇదే ప్రథమం.

ఇక్కడి రాజభవన్‌లో గవర్నర్ యల్. పి. సింగ్ యీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు.

దమ్ముల్గామ్ నూనె నిక్షేపాలు రుద్రసాగర్, అక్వాలి నూనెక్షేత్రాల మధ్యవుండని ప్రధాని అన్నారు.

దమ్ముల్గామ్ నూనెబావులద్వారా ప్రస్తుతం రోజుకు 80 టన్నుల నూనె లభ్యమవుతూండినతర్వాత సమాచారాన్ని శ్రీమాలవీయా చెప్పారు.

భారత్-యుగోస్లావియాల మధ్య వాణిజ్య విస్తరణ

బెల్‌గ్రేడ్, నవంబరు 22

దీర్ఘకాల ప్రాతిపదికపై ఉభయ దేశాల మధ్య రైలు బ్యాడన్‌లు, నౌకలు, ట్రాక్టర్లు మార్పిడి చేసుకోవడానికి యుగోస్లావియా - భారత్‌లు అంగీకరించాయి. ద్విముఖ వాణిజ్య విస్తరణలో భాగంగా పై విధంగా అంగీకరించాయి.

ఈ వాణిజ్యం ఈ ఏడాది రు. 165 కోట్లకు పైగా జరిగి రికార్డు స్థాపించనుంది.

ఆర్థిక సహకారానికి సంబంధించిన భారత-యుగోస్లావియా జట్‌కమిటీ 4 రోజుల సమావేశంజరిపిన అనంతరం ఈఒప్పందం కుదిరింది.

వచ్చే సంవత్సరం ప్రారంభంలో న్యూఢిల్లీలో జరిగే భారత - యుగోస్లావియా సంయుక్త కమిటీ సమావేశానికి సన్నాహకంగా తృతీయ దేశాలలో సంయుక్త యాజమాన్య పరిశ్రమల ఏర్పాటు, వాణిజ్యం, పారిశ్రామిక సహకారాలపై ఈ సమావేశం చర్చించింది.

యుగోస్లావియా సహకారంతో బార్‌లో నెలకొల్పుతున్న పర్యటక పరిశ్రమ ఈ సంవత్సరాంతానికి ముందే ప్రారంభించడం జరుగుతుందని జట్‌కమిటీ అంగీకరించింది. యుగోస్లావియా,భారత్ కంపెనీలకు మరో 6 నౌకలను నిర్మించే విషయాన్ని కూడా అంగీకరించడం జరిగింది.

భారత ప్రతినిధి వర్గానికి వాణిజ్య మంత్రిత్వ శాఖ సహాయ కార్యదర్శి శ్రీ డి జోషి నాయకత్వం వహించారు.

విద్యావ్యవస్థలో మార్పులకై పాఠ్యగ్రంథాల సంస్కరణ

హైద్రాబాద్ సభలో శ్రీనివాసులునాయుడు ప్రసంగం

హైద్రాబాద్, నవంబర్ 22

మెకాలే వలసవాద విద్యావ్యవస్థ ప్రతిబింబాలుగానున్న విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుటకు పాఠ్యగ్రంథాలను సమూలంగా మార్చు చేయాలని ఇక్కడ విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసులు నాయుడు కోరారు.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 20 తేదీన ఇక్కడ వన్నానా హాలులో పాఠ్య గ్రంథాల సంస్కరణ దినం జరపబడింది.

సభకు రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీరాం నరసింహారావు ప్రసంగిస్తూ పాఠశాలల పాఠ్య గ్రంథాలలో వున్న మతతత్వ, ప్రజాస్వామిక వ్యతిరేక, సంఘ వ్యతిరేక విషయాలకు సంబంధించిన భాగాలను తుదిని వివరించారు. ఇల్లాంటి పాఠ్య గ్రంథాలకు సర్వసత్తాక సోషలిస్టు, లౌకిక, ప్రజాస్వామిక భారతదేశంలో స్థానం వుండరాదని అన్నారు.

ఇల్లాంటి పాఠ్య గ్రంథాలను సమూలంగా మార్పుచేయాలని, పాఠ్య గ్రంథాలు మంచి విగా వుండటం గాక తమే పరిపోదని, దేశకాలానుగుణ్యం, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సరఫరా అయి పిల్లలు చదువుతున్న కృషిని గురించి అయన వివరించారు.

ప్రస్తుతం శ్రీలంకతో పరిష్కరించవలసిన సమస్య ఏదీ లేదని అయన సంతృప్తి వ్యక్తంచేస్తూ ఏ దేశంలోను సమస్యలు లేవు అని చెప్పుకోడానికి వీలుగా భారతదేశం కృషి చేస్తుంది అని అయన హామీఇచ్చారు. "ఆ క్రమం ఇప్పటికే ప్రారంభమైంది" అన్నారు.

పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాల పునరుద్ధరణను ప్రస్తావిస్తూ ఈ సంబంధాలు మరింత మెరుగుపడడానికి అవి అన్ని రంగాల్లోనూ ఆలని సమస్య ఏదీ లేకున్నారు.

బంగ్లాదేశ్ సౌభాగ్యం, సుస్థిరతపట్ల భారత్ ఆసక్తి కనబరుస్తున్నప్పటికి అదేశం గంగాజలాల ఎంపటీ సమస్యను బరా. సుచు తీయువెళ్ళిందని అయన అన్నారు.

మైత్రీ పూర్వక దృష్టితో ద్విపక్షతప్పల ద్వారాదమస్యనుపరిష్కరించే పద్ధతాయత మయినవై బరిని బంగ్లాదేశ్ ప్రభుత్వంనగ

[మిగతా 5 వ పేజీలో]

తీర్మానం ఆమోదం

శ్రీ చావన్ సమాధానం అనంతరం ఎ. ఐ. సి. సి. సమావేశం అంతర్జాతీయ పరిస్థితి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

వలసవాద, జాత్యహంకార వ్యతిరేక పోరాటాలకు పూర్తి తోడ్పాటు

ఎ. ఐ. సి. సి. ఆమోదించిన రాజకీయ తీర్మానం పునరుద్ఘాటన

జవహర్‌నగర్, నవంబర్ 2

ఇటీవలి కొలంబో శిఖరాగ్ర సమావేశం నొదించిన విజయాలు అరిస ఉద్యమ పురోగతిలో ఒక మైలురాయిని ఎ. ఐ. సి. సి. నేడు హర్షించింది

అలీనదేశాలు సమిష్టిస్వావలంబనదిశగా పయనించి నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను రూపొందించడానికి చేస్తున్న కృషికి నూతన నోల్సాహం యివ్వగలవన్న ఆశాభావాన్ని అది వ్యక్తం చేసింది.

వలస వాదం, జాత్యహంకారానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజావళికి తన పూర్తి మద్దతును ఎ. ఐ. సి. సి. అంతర్జాతీయ పరిస్థితిపై ఏకగ్రీవంగా ఆమోదించిన ఒక తీర్మానంలో పునరుద్ఘాటించింది.

చర్చ సందర్భంగా ఈ తీర్మానానికి హృదయపూర్వక మద్దతును ప్రకటిస్తూ, పాకిస్తాన్‌తో సామరస్య సంబంధాలు దిశగా వస్తున్న సానుకూల పరిణామాలను సభ్యులు హర్షించారు. బంగ్లాదేశ్ అనుసరిస్తున్న సంపర్కనాత్మక వైఖరిపట్ల విదేశం వ్యక్తం చేశారు.

వర్తి పావడానికి కృషి చేయదోతున్నాం" అన్నారు

చైనాతో సంబంధాలను ప్రస్తావిస్తూ, మామూలు సంబంధాలక్రమంపరింత పటిష్టం అవుతుందన్న విశ్వాసంతో కృషి చేయడానికి సంకల్పించాం. దేశాల మధ్య మామూలు సంబంధాలక్రమంఅన్నది ఉభయ దేశాల పరస్పర ప్రయోజనాలపైనా, ఇష్టం పైనా ఆధారపడి వుంటుందన్నారు. "ఈ దిశలో కృషి చేయడానికి ప్రతిపాదించాం"అని వివరించారు.

బంగ్లాదేశ్ అవలంబిస్తున్న పర్వణ విధానాన్ని ప్రస్తావిస్తూ, ద్విపక్షి సంప్రదింపుల ప్రాతిపదికపై సమస్యల పరిష్కారానికి భారత దేశం ఆసక్తి కనబరుస్తున్నప్పటికి బంగ్లాదేశ్ సహకరించడం లేదన్నారు.

భారత, బంగ్లాదేశ్‌ల మధ్య పరిష్కరించ

కొన్ని సవరణలతో ఆర్థిక తీర్మానం ఆమోదం

జవహర్‌నగర్, నవంబరు 22

ఎ. ఐ. సి. సి. సమావేశం నేడు మూడు గంటల చర్చ అనంతరం కొన్ని సవరణలతో ఆర్థిక తీర్మానాన్ని ఆమోదించింది.

తీర్మానాన్ని మేఘాలయ ముఖ్యమంత్రి కెప్టెన్ విలియం సంగ్మా ప్రవేశపెట్టారు. ఈ ఉదయమే అయన మేఘాలయ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన విషయం పాఠకులకు విదితమే.

జాతి ఆర్థిక సౌభాగ్యానికి మిగతాలోకంతో కలసి కృషి చేస్తానని చర్చల్లో పేర్కొనాయ, మణిపూర్, త్రిపుర ముఖ్యమంత్రులు అన్నారు.

దేశ పౌరులందరి సంక్షేమం కోసం కాంగ్రెస్‌పార్టీతోకలసి పనిచేయాలనే కోరిక పరిపక్వతగానే అఖిలపక్ష కొండతాతి నాయకుల సభ కాంగ్రెస్‌లో పరిఢవిల్లుతుందని శ్రీ సంగ్మా అన్నారు.

ఆర్థిక సర్వతో ముఖాభివృద్ధి ప్రస్తుతం దేశం ముందున్న కర్తవ్యమని,20అంశాల కార్యక్రమం గణనీయమయిన అభివృద్ధి సాధించిందనీ ప్రస్తుత ఈ దోరణిని కొనసాగిస్తూ యింకా వేగిరపరచాలని ఆయన అన్నారు.

తీర్మానాన్ని బలపరచిన మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. కె. దోరేంద్ర సింగ్ కల్లోలిత ప్రాంతమయిన నాగాలాండ్, మణిపూర్ మిజోరామ్‌లలో శాంతి అవతరించిందని ఈ ప్రాంతం ఆర్థికాభివృద్ధి దిశలో పురోగమించగలదని అన్నారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రకటింపబడనిచో అత్యవసర పరిస్థితి ప్రకటన రాజకీయ నిర్ణయంగా పరిగణింపబడేదనీ, శ్రీ సంజయ్‌గాంధీ బదు అంశాల ప్రధాని కార్యక్రమాన్ని యింకా బలపరిచిందని త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఎం. సేన్‌గుప్తా అన్నారు.

1971,1975 మధ్యకాలం దేశ ఆర్థిక చరిత్రలో జరుగుతూ మిక్కిలి గడ్డుకాలమని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్‌మిశ్రా అన్నారు.

ప్రధానితో శతపథి చర్చలు

జవహర్‌నగర్, నవంబరు 22

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథిల మధ్య నిన్న చర్చలు జరిగాయి. రాష్ట్ర రాజకీయ పరిస్థితిని యిద్దరూ సమీక్షించారు.

ఒరిస్సా కాంగ్రెస్ పాయకుల ప్రతినిధి వర్గం నేడిక్కడ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని రాష్ట్ర రాజకీయ పరిస్థితిని, అనావృష్టి పరిస్థితులను వివరించారు.

వర్షాల అనంతరం ప్రతినిధివర్గం తరపున రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ వినాయకాచార్య విలేకరులతో మాట్లాడుతూ కడపు పరిస్థితులకు సత్వర పరిష్కార చర్య న్ని సాధించకపోయినట్లయితే లక్షలాది ప్రజలు దుర్భిక్షపాలయ్యేదరని ప్రధానికి తెలియచేశామని అన్నారు.

ప్రతినిధివర్గంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బ్రిజ్‌మోహన్ మహంతి స్టేట్ మంత్రులు శ్రీ సి. వెంక, పి. డి. బరియాదాంగ్, డిప్యూటీ మంత్రులు శ్రీయుతులు జగన్నాథ్ పట్నాయక్, మక్షుల్‌అలీఖాన్ వున్నారు.

ఒరిస్సాలో సంజయ్‌గాంధీ పర్యటన

డిసెంబరు 19 వ తేదీన శ్రీ సంజయ్ గాంధీ ఒరిస్సాలో పర్యటిస్తారని ఉత్కల్ యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ రాల్‌పెడిక్కడ తెలిపారు.

ఎ. ఐ. సి. సి. సమావేశం ముగింపు

జవహర్‌నగర్, నవంబరు 22

రెండు రోజులపాటు యిక్కడ జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశం నేటి సాయంత్రం ముగిసింది.

ఎ. ఐ. సి. సి. సంతాపం

జవహర్‌నగర్, నవంబరు 22

గుండెపోటువల్ల నిన్న మరణించిన ఎ.ఐ.సి.సి. సభ్యులు శ్రీ నరసింగసింగ్‌కు ఎ. ఐ. సి. సి. శ్రద్ధాంజలి ఘటించింది. శ్రీ సింగ్ గొండా జిల్లాపరిషత్ అధ్యక్షులు కూడా.

మృతుల సంఖ్య 30 కి పెరుగుదల

– నెల్లూరు తుపాన్‌లో

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, నవంబర్ 22

ఈ నెల 18వ తేదీన సంభవించిన తుఫానులో నెల్లూరు' కావలి, కోవూరు తాలూకాల్లో మృతిచెందిన వారి సంఖ్య అధికార వర్గాలు తెలిపిన లెక్కల ప్రకారం 28 నుండి 30 కి పెరిగింది

అల్పాధిక సంఖ్యలో జరిహీన వర్గాలకు చెందిన వారి గృహాలు దెబ్బతిన్నాయి. సుమారు 30 వేల గృహాలు పూర్తిగా దెబ్బతినిపోయినట్లు ఇటీవల ఆయా ప్రాంతాల్లో పర్యటించిన యాత్రికేతులు తెలియజేశారు.

తుఫాను వచ్చి బదుకొజులు గడిచిపోయినప్పటికీ ఇంతవరకు గృహాలు కోల్పోయిన వారు తిరిగి తమ పరిస్థితి సానుకూలపరచుకోలేదు. ఒక్కొక్క గజిబెడ్ అదికారి ఆధ్వర్యంలోనిష్టియించబడిన గ్రామాల్లో పర్యటించి సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి కలెక్టర్ అధికార బృందాలను ఏర్పాటుచేశారు పూర్తిగా దెబ్బతిన్న గృహానికి 1 0 రూపాయలు, కొంతమేరకు నష్టం జరిగిన గృహాలకు రు. 75 లు వంపిణీచేసే కార్యక్రమం చేపట్టారు. కోవూరు, అల్లూరు టూబురూరు, కావలి ప్రాంతాల్లో ఎక్కువగా నష్టాలు జరిగాయి. విద్యుత్ స్తంభాలు, తీగలు యీ ప్రాంతాల్లో ఎక్కువగా దెబ్బతిన్నాయి. 16 వ తేదీ నుండి యింతవరకు కమ్యూనికేషన్లు సరిగా పునరుద్ధరింపబడలేదు.

కావలి మున్సిపల్ కమిషనర్ శ్రీ సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, పట్టణంలో 1500 గృహాలకు నష్టం సంభవించిందని, యింతవరకు 650 కుటుంబాలవారికి రు. 50 వేలు వంపిణీచేసినట్లు తెలిపారు.

మూడేళ్ళలో విద్యుత్ వినియోగంలో అఖిల భారత స్థాయికి చేరిక

రాష్ట్ర విద్యుత్ బోర్డు ఆశాభావం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 22

మనకున్న అత్యధిక వనరుల ఆధారంగా అఖిలభారత స్థాయి తలసరి విద్యుత్ వినియోగం రేటుకు రానున్న మూడునంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ చేరుకుంటుందని రాష్ట్రవిద్యుత్ బోర్డు ప్రకటించింది.

అఖిల భారత స్థాయి తలసరి విద్యుత్ వినియోగపురేటు 106 యూనిట్లుగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ రేటు 64 యూనిట్లు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ ద్విదశవార్షికోత్సవాల సందర్భంగా రాష్ట్ర విద్యుత్ బోర్డు సాధించిన ప్రగతిని, లక్ష్యాలను సమీక్షిస్తూ బోర్డు ముద్రించిన పాంపిలెట్‌లో ఈ విషయం ప్రకటించబడింది.

రాష్ట్రంలోనిమొత్తం 27,221గ్రామాలకు గాను 12,478 గ్రామాలకు ఇప్పటికే విద్యుదీకరణ చేయడం జరిగింది.

రాష్ట్ర విద్యుత్ బోర్డు ఆదాయం ఈ సంవత్సరం రు 100 కోట్లకు మించనున్నట్లు తెలియ చేశారు

50 వేల మంది ఉద్యోగులు గల ఈ సంస్థలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరువాత కార్మికక్రాంతితో ఒక్క పనిదినం కూడా నష్టంరాలేదని,నిర్ణీతకాలంలో విద్యుత్ ప్రాజెక్టుల పని పూర్తి చేయడానికి ఉద్యోగులు సహకరించారని తెలిపింది. కొన్నిచోట్ల ఎగువనుండికూడా వారు సహకరించారని పేర్కొన్నారు.

గడ్డిన ప్రణాళిక కాలంలో చేపట్టిన కార్యక్రమాలన్నింటిని పూర్తి చేసినట్లయితే వేలమెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధించగలమని తెలిపారు.

నాగార్జునసాగర్ జలవిద్యుత్ కేంద్రం 1977 జూన్‌లో శ్రీశైలం జల విద్యుత్ కేంద్రం 1978 ఆగస్టులో ఉత్పత్తిప్రారంభమవుతుందని తెలియజేయబడింది.

కొత్తగూడెం తర్మల్ యూనిట్‌మాత్రం ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఉత్పత్తిని ప్రారంభించగలదని తెలియజేయబడింది. విజయవాడ కేంద్రం 1978 డిసెంబరునుండి ప్రారంభమవుతుందని వెల్లడించారు.

రామగుండం, వణుగూరు సూపర్ తర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రణాళిక సంఘంఆమోదానికై ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల నివేదికనుప్రపంచ బ్యాంకుకు సమర్పించినట్లు తెలిపారు.

అయిదవ పంచవర్ష ప్రణాళికను రూపొందించినపుడు ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించినట్లు బోర్డు తెలియజేసింది.

ఒక్కొక్కటి 210 మెగావాట్ల శక్తిగల అయిదు యూనిట్లకు అనుమతి లభిస్తే ఈ ప్రణాళికాంతానికే రాష్ట్రం అదనంగా మరో 950 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదని తెలిపారు.

ఆంధ్రా బ్యాంక్ తన 53వ జన్మదినోత్సవాన
తన సంప్రదాయాన్ని, సేవనూ,
ముందుచూపునూ
ఓ కొత్త చిహ్నంలో
రూపురేఖలు
దిద్దుకుంటోంది.

54వ సంవత్సరంలో అడుగుపెడుతున్న
ఈ శుభసమయాన మా బ్యాంక్‌కు
ఓ కొత్త చిహ్నాన్ని ఏర్పరుస్తున్నాం.
మా శక్తియుక్తులనూ, ప్రగతిని చేసి తీరాలననే
తపననూ...సేవచాటునగల ఆంధ్రా బ్యాంక్
పరిపూర్ణతను మరియు విస్తృతం కావాలనే
ఉత్సాహాన్నీ వెలిబుచ్చే చిహ్నం.

ఆంధ్రా బ్యాంక్–మీ కోరికలు కార్యరూపం ధరించేందుకు

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ & సెంట్రల్ ఆఫీస్: హైదరాబాద్ 500 001 (ఆం.ప్ర.)
ఎస్. నాగరాజన్ — జనరల్ మేనేజర్
ఓ. స్వామినాథరెడ్డి — చైర్మన్

KIRON-AB-76/15

విశాలాంధ్ర

1976 నవంబరు 23 మంగళవారం

భారత్-బల్గేరియా సంబంధాలు

బల్గేరియా ప్రజా రిపబ్లిక్ అధ్యక్షులు టోడోర్ ఝివకోవ్ భారతదేశంలో జరిపిన పర్యటన, రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తదితర ప్రముఖులతో జరిపిన చర్చలు జయప్రదమై ఫలవంతంగా ముగిశాయి. ఝివకోవ్ జరిపిన మైత్రీ యాత్ర ఉభయ దేశాలమధ్య దిన దినాభివృద్ధి చెందుతున్న స్నేహ సహకార సంబంధాలకు సజీవ సంకేతంగా వుండగలదు. అలాగే పర్యటన ముగింపు సందర్భంగా విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో అన్ని ప్రపంచ సమస్యలపైనా ఏకీభావం, సారూప్యతా భావం కలగడం ఉభయదేశాల మధ్య వున్న సదవగాహనకు ప్రతిబింబం.

రాష్ట్రపతి భవనంలో యీ నెల 18న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, బల్గేరియా అధ్యక్షులు ఝివకోవ్ సమక్షంలో సంతకాలు పెట్టబడిన మూడు పత్రాలు - ఆర్థిక, శాస్త్రీయ సాంకేతిక సహకారంపై ఒప్పందం; వాణిజ్య నౌకా ఒప్పందం; 1977-78 సంవత్సరాల సాంస్కృతిక ఒప్పందం - ఉభయ దేశాల ఆర్థిక, సాంకేతిక సహకార, సాంస్కృతిక రంగాలలో గుణాత్మకమైన నూతన రూపాలను, మార్గాలను ఆవిష్కరిస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు. అలాగే రెండు దేశాల వాణిజ్య మంత్రులమధ్య 1977 సంవత్సరానికి సంబంధించి కుదిరిన వ్యాపార ఒప్పందం వాణిజ్య సంబంధాలలో కొత్తపుంతలు త్రొక్కి పరస్పర లాభకరంగానూ, శ్రేయోదాయకంగానూ అభివృద్ధి చెందుతున్న వాణిజ్య సంబంధాల విస్తరణకు, పరిపుష్టికి తోడ్పడగలదు. 1973లో కేవలం 10 కోట్ల రూపాయలుగా వున్న వ్యాపారం 1975 నాటికి 90.7 కోట్లకు శీఘ్ర గతిన పెరగడాన్ని 1977 సంవత్సరంలో రెండు దేశాలమధ్య 103 కోట్ల రూపాయలమేరకు వ్యాపారం చేసుకోవాలని ప్రతిపాదించడాన్ని గమనించినట్లయితే రెండు దేశాలు తమ స్నేహ సహకారాలను ఎంతగా వృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తున్నాయో అర్థం అవుతుంది.

తాజాగా కుదిరిన వ్యాపార ఒప్పందంమేరకు బల్గేరియా ఆరుకోట్ల రూపాయల విలువచేసే త్రవ్వకాల యంత్రాలను కొనుగోలు చేయాలని సంకల్పించడం, తర్వాత మరో 4 కోట్ల రూపాయల ఎక్విప్‌మెంటును కొనడానికి ఆసక్తి ప్రదర్శించడం ముఖ్యమైన అంశం.

ఉభయ దేశాల సహకార సంబంధాలలో మరొక ప్రధానమైన వ్యవసాయ-పారిశ్రామిక సముదాయాలు. ఇప్పటికే బల్గేరియా సహాయంతో నిర్మించబడిన రెండు సముదాయాలు - ఒకటి కర్నాటకలోనూ, మరొకటి బీహార్‌లోనూ - సత్ఫలితాలనిస్తున్నాయి. భారతదేశంలో మరో ఐదు రాష్ట్రాలలో ఈ వ్యవసాయ పారిశ్రామిక సముదాయాల నిర్మాణానికి రెండు దేశాలు ఆసక్తిని కనపరుస్తున్నాయి.

అలాగే యంత్ర నిర్మాణం, రసాయనాలు, ఫార్మసూటికల్స్, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలోనూ, ఆహారశుద్ధి రంగంలోనూ యితోధికంగా సహకరించుకోవడంలోనూ యితర దేశాలలో పారిశ్రామిక ఉత్పత్తి కొనసాగించడం, పౌర నిర్మాణాల తదితర అంశాలపై ఉభయదేశాలు కలసి పనిచేయాలని నిర్ణయించడం ముదావహమైన విషయం. 1974లో ఢిల్లీలోనూ, 1976లో సోఫియాలో జరిగిన చర్చల ఫలితంగా కుదిరిన నౌకా ఒప్పందం, అలాగే సాంస్కృతిక ఒప్పందం ఉభయ దేశాల స్నేహ సహకారాలలో నూతనాధ్యాయాన్ని సృష్టించగలవు.

రెండు దేశాల నాయకులు అనేక అంతర్జాతీయ సమస్యలపై సారూప్యతా భావాన్ని వ్యక్తంచేశారు. అలీన ఉద్యమ ప్రాధాన్యత, ఆసియాతోసహా అన్ని ప్రాంతాలకు సామరస్య వాతావరణం విస్తరించడం, నిరాయుధీకరణ తదితర ముఖ్యాంశాలపై ఏకీభవాన్ని ప్రదర్శించారు. అలాగే భారతదేశ పరిస్థితులపై యితర సోషలిస్టు దేశాల మాదిరిగానే తమ స్పష్టమైన అభిప్రాయాలను ఝివకోవ్ వ్యక్తీకరించారు. బల్గేరియా అధ్యక్షుడు జరిపిన యీ స్నేహయాత్ర ఉభయదేశాల మైత్రీ సంబంధాలను యింకా పరిపుష్టి, సుదృఢం చేయగలదని ఆశిస్తున్నాం.

ఖమ్మం జిల్లాలో 40 వేల సభ్యత్వం

యువజన సమాఖ్య నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, నవంబరు 17

ఖమ్మంజిల్లాలో 40వేల యువజనసమాఖ్య సభ్యత్వం చేర్పించాలని ఖమ్మంజిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యల సదస్సు నిర్ణయించింది.

సదస్సు ఖమ్మం మార్క్స్ భవన్‌లో ఈ నెల 15వ తేదీన జరిగింది.

శ్రీయుతులు టి. వి. చౌదరి, ఎం. రామారావు, శ్రీమతి శ్రీ కె సరళకుమారి సదస్సుకు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

అఖిలభారత యువజన నాయకులు, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సభ్యులు శ్రీ ఎస్. సుధాకరరెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై నివేదిక యిచ్చారు.

జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ సిద్ధి వెంకటేశ్వర్లు, గత సదస్సునుండి ఇప్పటివరకు జిల్లాలో యువజన, విద్యార్థి సమాఖ్యలు నిర్వహించిన కార్యక్రమాలపై నివేదిక ప్రవేశపెట్టారు.

జిల్లా యువజన సమాఖ్య మాజీఅధ్యక్షులు శ్రీ ఎ. గురుప్రసాదరావు సందేశం యిచ్చారు.

జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీటి. వి. చౌదరి నవంబరు 30వ తేదీ నాటికి జిల్లాలో 40 వేల యువజన సభ్యత్వం, 8 వేల విద్యార్థి సమాఖ్య సభ్యత్వం, 6వేల బాల సంఘ సభ్యత్వం, 3వేల యువమహిళా సభ్యత్వం చేర్పించి జిల్లా కేంద్రానికిపంపాలని భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రతిపాదించారు.

అనంతరం జిల్లా యువజన సమాఖ్య నూతన కమిటీ అధ్యక్షులుగా శ్రీటి.వి.చౌదరి ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఏలూరి శ్రీనివాసరావు, యమ్. రంగయ్యలు, కార్యదర్శిగా శ్రీ సిద్ధి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు డి. చిరంజీవి దాసు, బి. జానయ్య, కోశాధికారిగా శ్రీ కె. పిచ్చమయ్యలను ఎన్నుకున్నారు.

కమ్యూనిస్టు ఉద్యమ విప్లవ కాహళులుగా పార్టీపత్రికలు

కమ్యూనిస్టు పుర్యమను పురోగమనానికీ, ప్రజా సంఘాల నిర్మాణానికి, సోషలిస్టు భావాల విస్తృత ప్రచారానికి, శ్రామిక ప్రజల ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యల ప్రచారానికి, పరిష్కారానికి పార్టీ పత్రికలుపాత్ర కీలకమైంది:

పార్టీ పత్రిక పార్టీకిపున్న ఆయుధాలు అన్నింటిలోనూ శక్తివంతమైనది. ప్రతి నిత్యమూ వినిపించే పార్టీ వాణి అది. పార్టీ నడిపే ఉద్యమాలన్నింటికీ ప్రతిబింబం.

పార్టీ పత్రికల అభివృద్ధిలో పార్టీ, ప్రజా సంఘాల అభివృద్ధికూడా యిమిడివున్నాయి. అందుచేత పార్టీ పత్రికల అభివృద్ధికీ, రక్షణకు పార్టీ చూపత్తూ, ప్రజా సంఘాలు నిస్వార్థంగా కృషిచేస్తాయి.

యథాతథ వాదాన్ని, అరాచకత్వాన్ని, అవకాశవాదాన్ని, బోసిడిని, హింసను ప్రచారంచేసే చౌకబారు పత్రికలపలెగాక, కమ్యూనిస్టు పత్రికలు విప్లవ సిద్ధాంతాన్ని చేబట్టి, నిర్దిష్టమైన లక్ష్యం కొరకు వజ్ర సంకల్పంతో కృషి సల్పుతూవుంటాయి.

బూర్జువా పత్రికల నుండి పార్టీ పత్రికలను వేరు చేసేది ప్రపంచదృష్టంగా అర్థవంతమయిన పాక్షిక తత్వం (పార్టిజాన్‌షిప్) పార్టీ పత్రికలు మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాలను కట్టుబడి వుంటాయి. శ్రామికవర్గ విప్లవ పోరాట ఆయుధంగా, శ్రామికవర్గ అంతర్జాతీయ వాణిగా కృషి సల్పుతూ వుంటాయి.

గత ఏడు దశాబ్దాలుగా కమ్యూనిస్టు పత్రికలు ముద్రింపబడుతూ, నేడు, ప్రపంచ పత్రికా రంగంలో అగ్రశ్రేణిలో అత్యంత శక్తివంతమైన శ్రామిక ప్రజల ఆయుధంగా పురోగమిస్తూవున్నాయి. నేడు ప్రపంచంలోని ముఖ్య భాషలన్నింటిలోనూ (వందకు పైగా భాషల్లో) కమ్యూనిస్టు పత్రికలు ముద్రింపబడుతూ వున్నాయి.

సోషలిస్టు దేశాల్లో యావత్ ప్రజల వాణిగా, ప్రాచుర్యంగా పార్టీ పత్రికలు అత్యధిక సర్క్యులేషన్‌లో వ్యాప్తిలో వున్నాయి. కాని, పెట్టుబడిదారీ ప్రపంచంలో కార్మిక వర్గ శత్రువులు, బూర్జువా పండితులు, ప్రజాస్వామ్య వ్యతిరేక, ఫాసిస్టు ప్రభుత్వాలు తెచ్చిపెట్టిఅడ్డంకులను, నిర్బంధాలనుదాటిన ఎదుర్కొంటూ ఎంతో ఓర్పుతో, పట్టుదలతో కమ్యూనిస్టుపత్రికలుపురోగమిస్తూవున్నాయి.

ప్రపంచ పత్రికా రంగాన్ని పరిశీలిస్తే అత్యంత నిర్బంధకాండకు గురైనది కమ్యూనిస్టు పత్రికలేనని తోచకమానదు. నాటి ఫాసిస్టు పత్రికలు దగ్గరనుండి ఇటీవల మరణించిన ఫ్రాంకో పరకూ ప్రపంచ వ్యాపితంగా నిరంకుశ, ఫాసిస్టు శక్తులు శ్రామిక వర్గ అగ్రగామి దళం అయిన కమ్యూనిస్టుపార్టీలను, పార్టీ పత్రికలను రూపుమాపడానికివ్యర్థ ప్రయత్నం చేయడం జరిగింది.

ఎన్నో అడ్డంకులను ఎదుర్కొంటూ, నిర్వహణలో అనేక ఆటుపోట్లను అధిగమిస్తూ పార్టీ పత్రికలు నిలబడగలగడానికీ, అభివృద్ధిచెందడానికీ కారణం వాటికి కార్మిక వర్గ సహాయం, విస్తృత స్థాయిలో ప్రజల తోడ్పాటు వుండటమే. సమాజంలో అత్యధిక సంఖ్యాకులయిన శ్రామికప్రజల, మధ్యతరగతి ప్రజల ప్రగతికోసం అని దృఢ సంకల్పంతో కృషిసల్పుతంవల్లనే.

సోషలిస్టు దేశాల్లో పార్టీ పత్రికల ప్రాచుర్యం

సోషలిస్టు దేశాల్లో పార్టీపత్రికల సర్క్యులేషన్ లక్షల సంఖ్యలో వుంటుంది. ప్రపంచ విప్లవోద్యమానికి దృఢతార అయిన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా సర్క్యులేషన్ కోటికి మించివుంది. ప్రపంచంలో మరే దినపత్రిక సర్క్యులేషనీ కూడా ప్రావ్దాతో సరితూగలేదు (భారతదేశా లోని మొత్తం దినపత్రికల సర్క్యులేషన్ 80 లక్షలకు మించిలేదు).

టి. డి ఆర్, (జనవరి నుమారు రెండు కోట్లు మాత్రమే) పార్టీ కేంద్ర దినపత్రిక న్యూస్ డియుచ్‌లాండ్ సర్క్యులేషన్ 10 లక్షలు ; అదేవిధంగా కూబా (జనవరి 30 లక్షలు) పార్టీ పత్రిక 'గ్రామ'సర్క్యులేషన్ 6 లక్షలు ;

సోషలిస్టు దేశాల లోని కమ్యూనిస్టు పార్టీల పత్రికలలో ప్రోచ్యుయంపే పెట్టుబడిదారీ ప్రపంచంలోని పార్టీల పత్రికల సర్క్యులేషన్ అతి తక్కువగా వుంటుంది. జపాన్, ఫ్రెంచి, ఇటాలియన్ పార్టీ పత్రికల సర్క్యులేషన్ మాత్రం లక్షల సంఖ్యలో వుంది. దీనికి కారణం ఆ దేశాల్లో బైటఉన్న వంతమైన కార్మికవర్గం బలోపేతమైన కమ్యూనిస్టుపార్టీలు వుండడమే.

బానిసదేశానికి సంబంధించినంత వరకు రాజకీయ పార్టీలు ప్రచురించే పత్రికల సంఖ్యలోనూ, సర్క్యులేషన్ లోనూ కమ్యూనిస్టు పత్రికలదే అగ్రతాంబూలం. పెట్టుబడిదారీ ప్రపంచంలోని కమ్యూనిస్టు పార్టీలలో ద్వితీయ స్థానం భారత కమ్యూనిస్టు పార్టీదే.

పెట్టుబడిదారీ ప్రపంచంలో నేడు 75 వరకూ కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడివున్నాయి. కాని, వీనిలో 40పార్టీల వరకూ నిర్బంధకాండకు గురి అవుతూ, రహస్యజీవితాన్ని గడుపుతూ వున్నాయి. అయినప్పటికీ ఈ పార్టీలు పార్టీ సందేశాన్ని ప్రజలకు అందించడానికి ఏకరూపంలో, స్థాయిలో రహస్యంగా పత్రికలను ప్రచురిస్తూనే వున్నాయి.

సర్క్యులేషన్ పెంపుదలకు బహుముఖ కృషి

పార్టీ నిర్మాణ, ప్రచార, ఆందోళనా సాధనాలైన పార్టీ పత్రికలు సజీవంగా చైతన్యవంతంగా పెరుగుదలకొరకు పీడనా వార్షికోత్సవాలు, క్రియాశీల కార్యకర్తలు, నాయకులు నిరంతరం కృషి సల్పుతూ వుంటారు.

పార్టీ పత్రికలను నిర్వహించడంలోప్రతి ఒక్క పార్టీ సభ్యులు తప్పని సరిగా చదవాలి, అంతేగాక త్యాగ దీక్షతో పోషించుకోవాలి.

పార్టీకి చెందిన క్రియాశీల కార్యకర్తలు, వాలంటీర్లు, తరిక పేపర్లోను, ప్రత్యేక సందర్భాలలోను పత్రికల అభివృద్ధికికృషి చేయడంవల్ల కూడా సర్క్యులేషన్ గణనీయంగా పెంచడానికి అవకాశం వుంది. ప్రపంచంలోని ప్రతి కమ్యూనిస్టుపార్టీ ఈ కార్యక్రమాన్ని చేబడుతూనే వుంది.

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనటువంటి, సర్వతోముఖంగా అభివృద్ధిచెందినటువంటి సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి చెందిన లక్షలాది క్రియాశీల కార్యకర్తలు నడిపే తమ రోజువారీ పనిలో బోల్షివిక్ దీక్షతో పార్టీ సాహిత్యాన్ని విక్రయిస్తూ వున్నారు. ఫ్యాక్టరీలకు, వ్యవసాయ క్షేత్రాలకు, ఆఫీసులకు, యిండ్లకు, వీధులకూ కూడా వెళ్ళి పార్టీపత్రికలను, మ్యాగజైన్లను చందాలు చేర్పించుతూ వున్నారు.

లండన్ వీధుల్లో ఎమిల్ బర్న్స్

పార్టీ పత్రికల సర్క్యులేషన్ గూర్చి చెప్పేటప్పుడు ప్రపంచ ప్రఖ్యాత బ్రిటిష్ కమ్యూనిస్టు రచయిత ఎమిల్ బర్న్స్‌ను స్మరించలేము. ఆయన బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ రాజకీయ ప్రచార విభాగాధిపతిగా పనిచేశారు. కొన్నిసార్లనాటు పార్టీ సిద్ధాంత పత్రిక అయిన 'కమ్యూనిస్టు రివ్యూ'లో పాటు 'వరల్డ్ న్యూస్'కు సంపాదకవర్గాధ్యక్షత వహించారు. మార్క్సిస్టు ప్రామాణిక గ్రంథాలలోని ముఖ్యమైన భాగాలను నిష్ణాతతో ఏర్పరిచి 'హాండ్ బుక్ ఆఫ్ మార్క్సిజం' పేరుతో ప్రచురించారు.

బర్న్స్ విరచితమైన 'వాట్ ఈజ్ మార్క్సిజం' గ్రంథం తెలుగు భాషతో సహా ప్రపంచంలోని ముఖ్యభాషలన్నింటిలోకి అనువదించ బడింది. భారతదేశం లోనే ఆ గ్రంథ ప్రతులు వివిధ భాషల్లో లక్షకుపైగా అమ్ముడు పోయాయి. అట్టి మహా మేధావి తన చైనందిన రాష్ట్రకార్యక్రమాల్లో ముఖ్యంగానూ ఉదయం లేవగానే, ఎంత చలిగా వున్నా సరే లెక్కచేయకుండా కమ్యూనిస్టు పత్రిక మార్నింగ్ స్టార్ (పూర్వం డైలీ వర్కరు పేరుతో ముద్రింపబడేది)ను లండన్ వీధుల్లో విక్రయిస్తూ వుండేవాడు. తన కార్యక్రమాన్నాయన తాను ముసలివాడై అశక్తుడయ్యేదాకా నిత కర్తవ్యంగా కొనసాగించాడు.

"లా యూనిటీ"

పెట్టుబడిదారీ ప్రపంచంలో అత్యంత పెద్ద కమ్యూనిస్టుపార్టీ (సభ్యత్వం1కోటిలక్షలు) పత్రిక ఇటాలియన్ పార్టీ కేంద్ర పత్రికలా యూనిటీ తనపత్రిక 1924లో ప్రారంభించబడింది. ఇటలీ జాతీయ జీవితంలోనే నిర్మాణాత్మకమైన పాత్రను లా యూనిటీ నిర్వహిస్తూవుంది.

లా యూనిటీ సర్క్యులేషన్ 4,50,000 ప్రతిదినం 12 నుండి 16 పేజీలతో వెలువడుతుంది. అదివారం అనుబంధంతో పాటు,

జె. నరేంద్రదేవ్

ప్రాంతీయ అనుబంధ సంచికలు కూడా ముద్రింపబడతాయి.

పార్టీకి చెందిన క్రియాశీల కార్యకర్తలు ఇటాలియన్ శ్రామిక ప్రజల వాణి అయిన లా యూనిటీను ఇంటింటికీ, ప్లాటు ప్లాటుకు వెళ్ళి విక్రయిస్తూ వుంటారు.

లా యూనిటి వార్షికోత్సవాలుపెట్టబడు నెలంతా సాహస్యంగా రెండువారాలపాటు దేశ వ్యాపితంగా అత్యంతవుత్సాహ భరితంగా జరుగుతూ వుంటాయి. కాని ఈ ఏడాది నెల రోజులకు మించి అత్యంత కోలాహలంగా ఉత్సవకరంగా జరిగాయి. ప్రారంభోత్సవం సభ నేపెల్స్‌లో జరిగింది. ఈ వుత్సవాల సందర్భంలో వివిధ రూపాల్లో కళా ప్రదర్శనలు, సాహితీ గోష్ఠులు, రాజకీయ చర్చలు, సౌహార్ద ప్రదర్శనలు జరుగుతాయి. అంతేగాక పెద్దఎత్తున సంతలు కూడా ప్రారంభించబడతాయి. ఉత్సవాలు జరుగుతున్నప్పుడు ఉత్సవాలకు వేల సంఖ్యలో ప్రజలు హాజరవుతూ వుంటారు. సోదర పార్టీలకు ముఖ్యంగా సోషలిస్టు దేశాలకు చెందినవార్లిం ప్రతినిధివర్గాలు ఆహ్వానింప బడతాయి ఈ సర్క్యులు ఉత్సాహంగాపాల్గొంటూవున్నాడు.

హకాహటా వార్షికోత్సవం గతనెలలో మూడురోజులపాటు ఎంతో కోలాహలంగా జరిగింది. రాజధాని టోక్యో శివార్లలో టిజోపూరుద్ద జరిగిన ఈ వుత్సవాలకు లక్ష 50 వేలమందికిపైగా ప్రజలు పాల్గొనడంతో సహా హాజరయ్యారు.

నాలంగ్లో సంపాదకీయ చేసే స్పానిష్ పత్రిక

మహోజ్వల విప్లవ సాంప్రదాయాలకు, ఎనలేని త్యాగాలకు ప్రతిబింబం అయిన స్పానిష్ కమ్యూనిస్టు వారపత్రిక ముండో ఓబ్రెరో 1931 లో ప్రారంభంబడిన ఈ పత్రిక సెన్సెయిన్‌లో అతివాద శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకోడానికై జరిపిన పోరాటంలో నిర్మాణాత్మకమయిన పాత్రను నిర్వహించింది. 1976 నుండి ఈ పత్రిక వారపత్రికగా వెలువడుతూ వుంది.

పది పేజీలతో ముద్రిత మౌతున్న ఈ పత్రికలో రెండు పేజీలు ఫ్రాన్సు, ఇటలీ, అర్జెంటైనా తదితర దేశాలలో ప్రవాస జీవితం గడుపుతూవున్న స్పానిష్ జాతీయులకు ప్రత్యేకింపబడ్డాయి.

స్పెయిన్‌లో ఫాసిస్టు ఫ్రాంకో అంతర్యుద్ధాన్ని తెచ్చి పెట్టి పది లక్షల మంది దేశభక్తులను, ప్రజలను సంహరించి మరొక పదిలక్షలు మంది ప్రజలను దేశంనుండి గెంటివేసి అధికారాన్ని అతివాదశక్తులనుండి గుంజుకొన్న స్పానిష్ కార్మికవర్గం, మేధావుల అవధులకిశ్వాసాన్ని, ప్రేమను, ఆదరణను చూరగొన్న స్పానిష్ కమ్యూనిస్టుపార్టీని గాని, పార్టీ పత్రికలనుగాని నాశనం చేయలేక పోయాడు.

గత మూడు దశాబ్దాలుగా స్పానిష్ పార్టీ సాహిత్యం,పత్రికలు రహస్యంగాముద్రింపబడుతూ వున్నాయి. అయినప్పటికీ అవి అత్యధిక సంఖ్యలో ముద్రింపబడుతూ వున్నాయి.

ముందో ఓబ్రెరో సర్క్యులేషన్ లక్షల సంఖ్యలో వున్నదంటే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది. ఫాసిస్టు శక్తులు పెట్టే అడ్డంకులను చీల్చుకుంటూ ఈ పత్రిక వారం వారం ప్రజలకు అందుతూ వుంటుంది. ఈ పత్రిక సంపాదకం ఏజెన్సీలద్వారాకాక వాలంటీర్లే నిర్వహిస్తుంటారు.

పోర్చుగల్ విప్లవ విజయకేతనం "అవంతే"

అవంతే పోర్చుగల్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రపత్రిక సుమారు అర్ధశతాబ్దకాలం పోర్చుగల్ కమ్యూనిస్టుపార్టీ రహస్యజీవితం గడుపుతూ నేషనిస్టుమూకలకు,దోపిడీశక్తులకు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను నిర్వహించడంద్వారా నిర్మాణాత్మకమైన శక్తివంతమైన పార్టీగా రూపొందడం జరిగింది. ఫాసిజం నుండి విముక్తమైన ప్రస్తుత పోర్చుగల్‌లో ప్రజాతంత్ర పార్టీలకు బహిరంగంగా పని చేసే అవకాశం ఏర్పడింది.

అవంతే 1931 లో ప్రారంభింపబడింది,

(మిగతా 6 వ పేజీలో)

రాష్ట్రంలో మహిళా సంక్షేమ సహకారకార్పొరేషన్

మంత్రి శ్రీ సుబ్బారావు వివరణ

రాజమండ్రి, నవంబర్ 22

రు. 10 లక్షలతో మహిళా సంక్షేమ సహకార కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటిదని సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు తెలిపారు.

ఇక్కడకు 8 కిలోమీటర్ల దూరంగల బొమ్మూరుగ్రామంలో ఇటీ లాక్కాలు భవనానికు ప్రారంభోత్సవం చేశారు.

అంతకుముందు - మంత్రి చేమగిరిగట్టు గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు. కూనవరం. తోకాడ హరిజనవాడల్లో ఎలిమెంటరీ స్కూళ్ళ భవనాలకు శంకు స్థాపన చేశారు.

ఆ తరువాత మంత్రి కేంద్ర సహకార బ్యాంకు మంజూరుచేసిన రు. 8 వేలు పాడి పశువులు కొనుగోలుకు బహినవర్గాలకువెందిన 8 గురికి సంపణీ చేశారు. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు మంజూరుచేసిన రు. 40వేలు రుణాలను సన్నకారు రైతులకు ఎంచిపెట్టారు.

సిర్పూర్ తాలూకాలో శిస్తు రెమిషన్‌కై విజ్ఞప్తి

రెవిన్యూ మంత్రికి కమ్యూనిస్టుపార్టీ మెమొరాండం

కాగజ్‌నగర్, నవంబరు 21

అతివృష్టి,అనావృష్టివలితంగావంటలుదెబ్బతిన్నసిర్పూర్ తాలూకా సుకరుపు ప్రాంతంగా ప్రకటించాలని ఈ నెల 11న ఇక్కడికి వచ్చినరెవిన్యూమంత్రిశ్రీవి. నరసారెడ్డికిసమర్పించిన మెమొరాండంలో కమ్యూనిస్టుపార్టీ ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేశాయి.

మెమొరాండం అందజేసిన వారిలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. తిరుపతిరావు, రైతుసంఘ నాయకులు శ్రీ జి. మొండి, వ్యవసాయ కార్మిక సంఘ కన్వీనర్ శ్రీ సి, రాజనర్సయ్య, యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. రాజయ్యలు వున్నారు.

తాలూకాలోశిస్తురెమిషన్ మంజూరుచేయాలని, వాణిజ్య పంటలపై పన్ను రద్దుచేయాలని బ్యాంకురుణాల వసూలు వాయిదా వేయాలని. విరివిగా రుణ సౌకర్యాలు కల్పించాలని, హరిజన, గిరిజన ప్రాంతాలలో గంజి కేంద్రాలు ఏర్పాటు చేయాలని మెమొరాండంలో కోరారు.

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ భూములపై నిర్మార్ పేపరుమిల్లు నర్సరీ మిల్లులకు చెందిన భూములపై 30 సంవత్సరాల క్రితంనుండి ఇండ్లు వేసుకొని ఉన్న దాదాపు 5 వేల కుటుంబాల వారందరికి ఆ స్థలాలపై పట్టా హక్కులు కల్పించాలని ఇండ్లను తొలగించడమై ఫ్యాక్టరీల మేనేజమెంట్లు చేస్తున్న ప్రత్యక్ష, పరోక్ష పన్నిడులను, కోర్టు చర్యలను నిలుపుదల చేయాలని మరో మెమొరాండంలో మంత్రిని కోరారు.

38 ఇ సర్టిఫికేట్లు పొందిన పేరైతుల భూములను దౌర్జన్యంగా ఆక్రమిస్తూ పంటలను ఎత్తుకుపోతున్న మర్తిడి గ్రామ మాజీ దార్లపై కఠిన చర్యలు తీసుకొని పేద రైతుల భూములను, పంటలను కాపాడాలని, అనేక గ్రామాలలోని మాజీ దార్ల భూములను తీర్పు కాలంనుండి కబ్జాలు కలిగివున్న పేద రైతులందరికి 38 ఇ క్రింద పట్టాలు ఇప్పించాలని, మర్తిడి, బాబానగర్, ముత్తంపేట, గురుడుపేట, కొండపల్లి, కొండవల్లె, ఎల్లూరు, ఈజగాం తదితర అనేక గ్రామాలలోని ప్రభుత్వ భూములను ఆక్రమించిన భూస్వాములను తొలగించి పేదలకు పంచాలని, అడివిలేని తాత్కాలిక ఫారెస్టు భూములను మాజీ పట్టాలు రద్దు భూములను భూ సంస్కరణల మిగులు భూములను ప్రభుత్వ అన్ని రకాల అవసరాలను సేదలకు సంచే కార్యక్రమం తీవ్రతరం చేయాలని కోరారు. త్రిపక్షవర్గంతో గంటసేపు చర్చించిన మంత్రి అన్ని సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని చెప్పారు.

నివేశన స్థలాలకు పట్టాల పంపిణీ

వీరవాసం, నవంబర్ 21

పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం గ్రామంలో 47 మందికి ఆఫు వరిక్షేత్రపాల మంత్రి శ్రీ యర్రా నారాయణస్వామి నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా 12 వ తేదీన నర్సాపురం సబ్‌కలెక్టర్ శ్రీ పి. రామకాంతారెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సర్పంచ్ శ్రీ బోను నారాయణ, వీరవాసరం ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శ్రీ జి. నర్సింహమూర్తి, ప్రైమరీ ఎగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు శ్రీ పెద్దాడ నర్సింహారావు, దేవస్థానాల శరపున శ్రీ మద్దాల ఫీమన్నలు మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించారు. ఉపసర్పంచ్ శ్రీ సాలా వెంకటరత్నం వందన సమర్పణతో సభ ముగిసింది.

మంగళగిరి సమితిలో టీచర్ల కో-ఆర్డినేషన్ కమిటీ

మంగళగిరి, నవంబర్ 0

మంగళగిరి పంచాయతీసమితిలోనిటీచర్లు, పాఠశాలల సమస్యలపై చర్చించుటకు సమావేశం అక్టోబర్ 30 వ తేదీన సమితి ఆఫీసులో జరిగింది.

ఈ సమావేశంలో బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ జి. పకీరెడ్డి, విద్యా విస్తరణాధికారి శ్రీ డి. వి. నారాయణ నాలుగు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు 14 మంది పాల్గొన్నారు.

సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ తరపున శ్రీయుతులు వి. కోటేశ్వరరావు, టి. వెంకటేశ్వరరెడ్డి, డి. హనుమంతరావు, వి. రామకృష్ణ పాల్గొన్నారు. తమ సంఘం తరపున 9 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని వి. డి.ఓ.కు అందచేసి వెంటనే పరిష్కరించాలని కోరారు.

అత్తిలి సర్పంచ్‌కు సన్మానం

అత్తిలి, నవంబరు 20

అఖిల భారత స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికయిన అత్తిలి గ్రామ సర్పంచ్ శ్రీ వేకల వీరన్న, శ్రీ బానన్నలను స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం ఇటీవల సన్మానించింది.

సన్మానసభకు శ్రీ వరం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సభలో తెలుగు లెక్చరర్ శ్రీ బ్రహ్మానందం, శ్రీ వాడేళ్ళఅప్పలాచార్యులు, శ్రీ పట్నాల బసవయ్య, శ్రీ కె. యస్. మూర్తి ప్రసంగించారు.

శ్రీ ముదపాక అప్పలాచార్యులు సన్మాన పత్రం చదివారు. సన్మానితులను నూతన వస్త్రాలతో సత్కరించారు.

ప్రసూతి కేంద్రం ప్రారంభం

తాడేపల్లిగూడెం తాలూకా గణపవరం వాసవీ కన్యకాపరమేశ్వరీ పద్మశాల సంఘం యిచ్చిన రు. 2 లక్షల విరాళంతో నిర్మించిన ప్రసూతి కేంద్రానికి జిల్లా కలెక్టర్ శ్రీ కుమారస్వామిరెడ్డి యిటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ కేంద్రం నిర్వహణకు రెడ్‌క్రాస్ సంస్థ రు. 50 వేలు మంజూరు చేసింది. ఇతర సౌకర్యాల కల్పనకు సహాయం చేయగలనని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. ధర్మారావు అన్నారు. సమితి మాజీ అధ్యక్షులు శ్రీ జూపల్లి వెంకట్రామయ్య, జిల్లాపరిషత్ మాజీచైర్మన్ శ్రీ సత్యనారాయణరాజు, శ్రీమతి పసలక్ష్మమ్మ, శ్రీ ఆర్.యస్.యన్.రాజులుప్రసంగించారు.

ఎయిడెడ్ స్కూళ్ళ టీచర్ల కుటుంబ పెన్షన్‌కై విజ్ఞప్తి

గుంటూరు, నవంబరు 17

ప్రభుత్వ పాఠశాలలలో పనిచేయు టీచర్లకు వలెనే ఎయిడెడ్ పాఠశాలటీచర్లకు కూడా యింటి అద్దె అలవెన్సు, కుటుంబ సంక్షేమపథకం, మెడికేషన్ సౌకర్యాలు కల్పించాలని యిటీవల గుంటూరు ఎస్. టి. అగ్రహారం ఎలిమెంటరీ స్కూలులో జర

ఆంధ్రాయూనివర్శిటీ ఫలితాలు

బి. ఏ. (యన్. యస్.)

(మూడవ సంవత్సరాంతం)

వార్తేడు, నవంబర్ 22

1976 సెప్టెంబరులో ఆంధ్రా యూనివర్శిటీవారు నిర్వహించిన మూడవ సంవత్సరాంతం బి. ఏ. (స్యూడ్రిడ్) పరీక్ష ఫలితాలు యీ దిగువనిస్తున్నాం.

ఫస్టుక్లాస్: లేదు.

సెకండ్‌క్లాస్: 860 2839 4825 6475

థర్డ్ క్లాస్ : 350 58.69 663 836 50 54 64 69 1211 42 653 724 35 37 2397 450 3119 552 64 896 4429 32 802 04 52:3 723 6054 276 77 861 7343 483 86 92 8108 15 232 38 40 570 940 44 9041 130 431 10191 212 70 791 815 999 11158

మొత్తం పరీక్షలో 658 59 846 1228 47 1520 1936 2425 3563 3829 32 66 4416 4807 5630 5713 38 6056 57 273 6457 7482 8116 247 71 9442 44 729 68 10179 204 23 34 46 75 796 11047 129

క్రింది నంబర్లు తర్వాత ప్రకటించబడును.

662 778 1225 1239 3282 3379 3538 3441 4319 4805 4906 6272 6464 6465 6471 6855 7059 7060 8437 9124 3726 10132 10150 10151 10167 10170 10189ఎ 11015 11016 11030 11064 10276 11178 11181 11182

ఈ దిగువ నెంబర్లు నిలిపివేయబడినవి. 6447 6477 7466 9420

బి.కాం. (స్యూడ్రిమ్)

మూడవ సంవత్సరాంతము

పార్టు II

ఫస్టుక్లాసు లేదు.

సెకండు క్లాసు : 59 60 1578 1997. 2115 487 892 2866 877 4 82 582 907 5903 911 6733 76 8614 15 16 583 586 870 71 72 9130 43 45 47 32 644 822

10015 11557 12137 249 521 29 31 625 27 13213 645 669 70 14125 718 15399 441

థర్డ్‌క్లాస్ : 58 645 701 07 42 1219 23 1503 18 19 69 77 79 80 1927 94 2105 13 16 17 18 22 313 490 506 23 55 58 60 63 64 91 3435 646 739 978 4054 62 65 559 61 877 903 5311 448 49 922 57 6342 470 81 83 84 790 52 66 67 68 7019 42 844 51 273 744 8013 17 18 440 51 587 88 837 48 9144 48 825 946 74 78 10012 34 596 699 10 11106 07 11 356 526 34 48 63 69 78 12135 255 63 410 6 8 13203 14 668 72 14137 624 40 708 15308 440 739 63 64 16289 319 319.ఎ

పార్టు II మూడవ సంవత్సరం మొత్తం పరీక్షలో : 41 604 1910 2104 889 3832 4040 14 41 58 88 91 566 605 826 46 5428 936 6440 50 61 714 64 7013 21 708 8381 9011 59 10093 535 11402 12502 1403 2 119 39 563 70 612 719 2 16225 301 16.ఎ

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

1 24 27 85 634 35 42 46 50 1243 1464 76 1950 64 2000 02 06 101 599 782 813 85. 3518 860 75 971 74 4023 30 32 42 540 88 93 878. 5310 470 897 6741 7026 31 53 712 20 22 8607 421 46 570 850 59 67 9.1 5 500 617 28 780 969 7 11104 517 93 48 12134 51 262 484 85 542 86 620 13451 511 14057 64 74 106 28 572 77 90 93 95 600 01 03 10 13 28 40 58 62 90 93 700 03 15 16297 805 703 06 21 27 33 16203 14 18 20 21 6 27 35 36 42 64 69 73 82 300 1 13 17 42 47 48 5 52 53 67

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు నిలిపివేయబడినవి.

2871 5413 5424 9810 9758 1819 10736 11011 14013 12181 4353 14603 15710

1976 సెప్టెంబరులో జరిగిన పరీక్షలకు హాజరయ్యినట్లు పంపిన దరఖాస్తులలో అభ్యర్థులు చేర్చాల్సిన అక్షరములు 1976 సంవత్సరం 27 వ నెంబరుగా చూచుకుని స్టేట్ మెంట్‌ను పంపడం జరుగుతుంది.

ఇండస్ట్రియల్, కు. యు. సి పాస్ సర్టిఫికెట్లను ఇంతకుముందు పంపిన అభ్యర్థులు మార్కుల షీట్ మెంట్లు పంపనవసరము. మార్కుల స్టేట్‌మెంట్లను పంపించుటగాని అభ్యర్థులు పై సర్టిఫికెట్లను పంపవలసి వుంటే

యం. ఇడి. డిగ్రీపరీక్ష

ఫస్టుక్లాసు : 1043 47 53 61 72 97 83 86 87.

సెకండ్ క్లాస్ : 1046 53 56 57 62 66 67 68 69 70 71 73 74 75 76 78 81 82 84 89 91.

1044 45 48 49 51 52 54 55 58 60 65 77 80 85 88 90 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

విద్యాప్రవీణ (ప్రిలిమినరీ)

మొత్తం పరీక్ష : 74 263 366

విద్యా ప్రవీణ (ఫైనల్)

ఫస్టుక్లాస్ : లేదు.

సెకండ్ క్లాస్ : 5.

థర్డ్‌క్లాస్ : 5 111 113 150.

275 నంబరు ఫలితం తర్వాత ప్రకటించబడును.

భాషా ప్రవీణ (ప్రిలిమినరీ)

మొత్తం పరీక్ష : 6 37 81 83 114 151 155 193 214 226 246 396 441 443

156 181 440 469 472 475 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

భాషా ప్రవీణ (ఫైనల్)

ఫస్టుక్లాసు : 21 93 389

సెకండ్‌క్లాస్ : 220

థర్డ్‌క్లాస్ : 58 131 172 335 413 415

20 184 232 486 490 నంబర్ల ఫలితాలు-తర్వాత ప్రకటించబడును.

భాషా ప్రవీణ కోర్సుకు ప్రవేశ పరీక్ష

32 33 66 67 69 70 102 46 86 87 88 91 92 223 300 07 10 11 47 49 91 434 503 09 10 11 16 18 19 21 23 25 28 29 30 31 39 41 43

361 433 515 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించ బడును.

మారిపోతున్న ఆహార అవసరాలు

లక్నో, నవంబరు 22

21వ శతాబ్దం నాటికి దేశానికి కావలసిన ఆహారం, నీటి అవసరాలు ఈనాటి అవసరాలతో పోల్చిచూస్తే భారీ భిన్నంగా వుంటాయి. కనుక కేవలం రెండు దశాబ్దాల దూరం వున్న ఆ కాలానికి తగినట్లు అందవలసిన సుందే మేలుకోవడానికి మన శాస్త్ర సాంకేతిక శక్తియుక్తులన్నీ వినియోగించాలి.

రూర్కీలా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జైకృష్ణ ఈ విషయం చెప్పారు. భారత మైనర్ సర్వే 125 వ వార్షికోత్సవ సందర్భంగా శాస్త్రాంపై జరిగిన సింపోజియంను అతను ప్రారంభించాడు.

న్యూయార్క్‌లో శాంతిపా చిత్రకళా ప్రదర్శన

న్యూయార్క్, నవంబరు 22

ప్రముఖ భారతీయ చిత్రకారుడు శాంతిపా (గుజరాత్) సృష్టించిన సిటిస్కేపులు ప్రకృతి దృశ్యాలు, మెకాయిక్ మ్యూరల్స్ ప్రదర్శన ఇక్కడి "న్యూ ఇండియా హౌస్"లో నలుపురు భారతీయులు, అమెరికన్‌లనుఅలరిస్తోంది.

ప్రసంగంలో వలు చోట్ల ప్రశంసలు పొందిన శాంతిపా చిత్రాలు ఇంతకుముందు వాషింగ్టన్‌లో భారత రాయబార కార్యాలయం పక్క ప్రదర్శింపబడ్డాయి. డాల్టిమోర్, చికాగోలో ప్రదర్శనలు నిర్వహించబోతున్నాడు.

సభలు-సమావేశాలు

పరంగర్‌జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం ఈనెల 28 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పరంగర్ పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యవర్గ సమావేశం ఈనెల 28 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ రాధా థియేటర్ వద్దగల (విశాలాంధ్ర కార్యాలయం)లో జరుగుతుంది.

విశాఖ విద్యార్థి సమాఖ్య సదస్సు

వార్తేడు, నవంబరు 21

విశాఖపట్నం విద్యార్థి ఫెడరేషన్ సదస్సు ఈ నెల 12 వ తేదీన శ్రీ అయ్యపరావు అధ్యక్షతన జరిగింది.

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీరాం నర్సింహారావు సదస్సులో పాల్గొంటూ ప్రస్తుత విద్యావ్యవస్థలో లోపాలను వివరించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థి నాయకులు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ నలాయినీలు, శ్రీ రాజాలు ప్రసంగించారు.

తర్వాత శ్రీ నలాయినీలు కన్వీనర్‌గా, శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ చంద్రశేఖర్‌లు సహాయ కన్వీనర్‌లుగా 29 మంది సభ్యులతో సమావేశం కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

విద్యార్థి నాయకులు శ్రీ జి. కిషోర్ ప్రవేశపెట్టిన యీ క్రింది తీర్మానాలను సదస్సు ఆమోదించింది.

ఆసరాపల్లిలో విద్యార్థులు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ఎటువంటి అడ్డంకులు లేకుండా కొనసాగించేందుకుఆసుమతివ్వాలని అందుకు అవసరమైన చర్యలను యూనివర్శిటీ అధికారులు తీసుకోవాలి.

విద్యార్థులు నివసించే హాస్టళ్ళలో పరిస్థితులను మెరుగు పరచాలి.

ఆంధ్ర యూనివర్శిటీ స్వర్ణోత్సవాలను 1977 ఏప్రిల్‌కి వాయిదా వేయాలి.

సెమిస్టర్ పద్ధతిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి సంఘ మండలులను ఏర్పాటుచేయాలి.

కాకినాడలో ప్రదర్శన

కాకినాడ, నవంబరు 20

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ కాకినాడ శాఖ ఆధ్వర్యాన ఈ నెల 14 వ తేదీన ప్రజాస్వామ్యం - స్వాతంత్ర్యం - సోషలిజం - దిదోత్సవం సందర్భంగా సోషల్ వెల్ఫేర్ హాస్టల్, హైస్కూల్ విద్యార్థులు 200 మంది గ్రాంటు పెందలాని ప్రదర్శన జరిపారు.

పై సమస్యలపై కాసేపు సభ్యులాలు శ్రీమతి గాదం కమలాదేవికి, జిల్లాకలెక్టరుకు మెమొరాండాలు సమర్పించబడ్డాయి. ప్రతినిధి వర్గానికి వట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ భగత్ కుమార్, అధ్యక్షుడు శ్రీ సి.హెచ్. సుబ్బారావు శ్రీ యం. సోమసుందర్, మాచిరావు, సత్యానందం, రమేష్, భూపతి విజయకుమార్, రామకృష్ణ నాయకత్వం వహించారు. గ్రాంటును పెంచటానికి కృషిచేస్తానని, హాస్టళ్ళకు నిత్యదీపతైలపర వస్తువులు సరఫరా చేస్తామని మెడికల్ సౌకర్యాలను కలిగిస్తామని జిల్లా కలెక్టరు ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు.

ఇటీవలి లాహోర్‌లో జరిగిన అంతర్జాతీయ క్రీడల్లో 14 స్వర్ణపతకాలను గెలుచుకొన్న భారత క్రీడాకారులను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అభినందిస్తున్నప్పటి చిత్రం

అండమాన్‌లో ప్రవాస శిక్షననుభవించిన స్వాతంత్ర్యసమరయోధుల సమావేశం

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయం అజయ్‌భవన్‌లో

న్యూఢిల్లీ, నవంబర్ 22

అండమాన్ మాజీ రాజకీయ ఖైదీల గౌరవార్థం, భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో ఈనెల 13 న ఒక సమావేశం జరిగింది. వారి ప్రస్తుత పరిస్థితులను అవగాహనచేసుకొనడానికి ఈ సమావేశం వీలుకల్పించింది.

ఈ సమావేశానికి సెల్లులార్ జైలు అండమాను దీవులలో కారాగారవాసం చేసిన వందమందికి పైగా స్వాతంత్ర్య యోధులు, ప్రస్తుతం మరణించిన సహపోరాటపరుల స్వాతంత్ర్య యోధుల భార్యలు కొంతమంది హాజరయ్యారు.

పరిసవాద దోపిడీ పీడనల నుండి విముక్తికై భారత జాతీయ ఉద్యమంలో వీరోచితమైన త్యాగాలు, పోరాటాలలో పునీతమైన స్వాతంత్ర్య యోధులలో గూడిన ఈ సమావేశం నిజంగా గత చరిత్రలో మరొకసారి జరిగి వేయకమే.

భారత కమ్యూనిస్టుపార్టీ కంట్రోల్ కమిషన్ చైర్మన్ శ్రీ జి. అధికారి, సత్యుడు అజాద్ (లాహోర్ కుట్ర కేసు 1915) శ్రీ మోహన్‌సింగ్ జోష్, పార్లమెంట్ సభ్యులు శ్రీ హిరేన్ ముఖర్జీలు అండమాన్ మాజీ రాజకీయ బందిఖానాలైన కృష్ణసింగ్ అజాద్, గణేష్‌ఘోష్, లాల్ చంద్ బాసర్ జోష్, శ్రీ ప్రబోధ్‌కుమార్‌లు, విశ్వనాథ మాథుర్, షిల్‌వర్మ, టి. పద్మనాభం శివన్‌లతో సమావేశమయ్యారు.

హిరేన్ ముఖర్జీ ప్రసంగిస్తూ అణగారిన ప్రజల గౌరవాన్ని పోరాట పటిమను నిలబెట్టేందుకు తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా త్యాగాలు చేసిన వారిలను అభినందించారు.

అండమాన్ మాజీ రాజకీయ బాధితుల తరపున శ్రీ విశ్వనాథ మాథుర్ ప్రసంగిస్తూ అండమాన్ సెల్లులార్ జైలులో సహజీవనం చేసిన 225 మందిలో (వీరిలో 21 మంది బంగ్లాదేశ్‌లో వున్నారు) 1961 లో అండమాన్ మాజీ రాజకీయ ఖైదీల సౌభ్రాతృత్వ బృందాన్ని ఏర్పాటుచేసిన విషయాన్ని ప్రస్తావించారు.

ఈ సొసైటీ తన సభ్యుల ప్రయోజనాలను, సంక్షేమాన్ని యిప్పుడు ప్రస్తుతం మరణించిన మాజీ అండమాన్స్ రాజకీయ ఖైదీల కుటుంబాలతో సన్నిహిత సంబంధాలను కలిగి వుంటుంది.

ప్రస్తుతం ఈ సొసైటీ కేంద్ర ప్రభుత్వంనుండి ఈ క్రింది పేర్కొన్న అంశాలపరిష్కారం చేస్తానని శ్రీమాథుర్ తన ప్రసంగంలో చెప్పారు.

1. సొసైటీ చేసిన కృషి అనంతరం జాతీయ స్మారకచిహ్నంగా ప్రకటించబడిన అండమాన్స్ సెల్లులార్ జైలును పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలి.

2. ఈ జాతీయ స్మారక చిహ్నానికి ప్రారంభోత్సవం జేసేందుకు 1977 జనవరి 26 న ఒక పుష్పవాన్ని ఏర్పాటు చేయడం, దానిని సొసైటీ సభ్యులను ప్రభుత్వ అతిథులుగా ఆహ్వానించడం.

3. మాజీ అండమాన్ రాజకీయ ఖైదీలకు అందరికీ ఒకే విధంగా నెలకు రు. 500 పింఛను చెల్లించడం.

4. జాతీయ విముక్తి ఉద్యమ చరిత్రకు మూలస్తంభాన్ని యివ్వడం. మూలస్థానాలలో మృతవీరుల మహత్తర త్యాగాలకు తగిన స్థానాన్ని కల్పించడం.

అండమాన్స్ సెల్లులార్ జైలును జాతీయ స్మారక చిహ్నంగా పరిరక్షించాలని సొసైటీ తీవ్రంగా కృషిచేస్తున్న రోజులలో భారత కమ్యూనిస్టుపార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, ఇతర పార్లమెంటేరియన్‌లతో కలిసి తమకు సహకారం చేయాలని శ్రీ మాథుర్ చెప్పారు.

అజయ్‌భవన్ సమావేశానికి హాజరైన వారిలో యితరులతోపాటు (వృద్ధిపేంగ్ ఎక్కువ శ్రద్ధ వహించాలని కోరారు.

సమితి మాజీ అధ్యక్షులు శ్రీ బోళ్ళ సత్యనారాయణ గన్నవరం సమితిలో కార్యకలాపాలను సమీక్షించారు.

మంత్రి శ్రీ సుబ్బారావు, రు. 40 వేలతో రాపులపాలెం హరిజనవాడలో నిర్మించిన పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. కొత్తపేటలో రు.31 వేల వ్యయంతో నిర్మించిన పాఠశాలను, కె. పెదపూడిలో 10 వేలతో నిర్మించిన పాఠశాల భవనానికి మంత్రి శ్రీ హనుమయ్య ప్రారంభోత్సవం చేశారు.

ముంగండలో పాఠశాల భవనాలకు శ్రీ బిళ్ళ సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

పుల్లదుర్రులో పాఠశాల భవనాలను శ్రీ టి. వి. కె. సత్యనారాయణరావు కంసస్థాపనచేశారు.

రాపులపాలెంలో 350 మంది హరిజన, షెడ్యూలు కులాలకు చెందినవారికి మంత్రి సుబ్బారావు ఇళ్ళస్థలాల పట్టాలు పంపిణీ చేశారు. బకాయి పన్నులకు పాడి పశువుల కొనుగోలుకు రుణాలు పంచిపెట్టారు.

ముంగండలో మంత్రి శ్రీ హనుమయ్య 354 బంజరుభూములు లీజు పట్టాలు పంచిపెట్టారు.

ముంగండలో జరిగిన సభలో శ్రీ గర్లం మహిపాల్ రెడ్డి (ఎం. ఎల్. ఎ.), శ్రీ బక్కం పాపారావు (జిల్లాపరిషత్ కార్యదర్శి), శ్రీ వి. రామకృష్ణ చౌదరి (ఎం. ఎల్. ఎ.) తదితరులు ప్రసంగించారు.

వీరేశలింగం కందుకూరి విగ్రహం స్థాపనకు నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, నవంబరు 20

హితకారిణి సమాజం అధ్యక్షులు శ్రీ వీరేశలింగం పంతులు కందుకూరి విగ్రహాన్ని స్థానిక ఇన్నీస్‌పేటలో స్థాపించాలని నిర్ణయం తీసుకొన్నారు.

ప్రస్తుతమున్న నిమింటు విగ్రహం కోదనీయమైన స్థితిలో వుండటం చేత దాని స్థానాన కందుకూరి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించారు.

ఈ విషయాన్ని ఇటీవల వీరేశలింగం కాలేజీలో జరిగిన పుర ప్రముఖుల, అధ్యాపకుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ హితకారిణి సమాజం అధ్యక్షులు శ్రీ మెండ్రేటి లక్ష్మీపతి తెలియచేశారు.

ఇందుకు పురప్రజలే గాకుండా యావదాంధ్ర ప్రజలు, సంస్థలు సహకరించాలని ఆయన కోరారు.

కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ మేనూరి సత్యనారాయణ స్వాతంత్రంవెబుకూ కందుకూరి హానికిదాదాపుగు.30వేలు కాగలదని ఇందుకు ప్రజలు విరాళాలు ఇవ్వాలని,ఇప్పటికి రాజకీయ అధ్యాపకులు, విద్యార్థులు సహకారం అందిస్తున్నదానికి వారిని అభినందించారు.

డా॥ వానిరెడ్డి ప్రభాకరరావు, పత్రికా రచయిత శ్రీ ఆర్. వి. పెద్దాయి, సహకార సంఘాధ్యక్షులు శ్రీ గంధం సీతారామాంజనేయులు, శ్రీ ఆచంట వేణుగోపాలస్వామి, అంధ్రకేసరి యువజన సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎం. చిరంజీవి, ఎస్. జి. టి. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ గంటి సీతారామమూర్తి ప్రసంగిస్తూ ఈ మహత్తర కృషికి సహకారం అందివ్వగలమని ప్రకటించారు.

శ్రీయుతులు మెండ్రేటి లక్ష్మీపతి, డా॥ వానిరెడ్డి ప్రభాకరరావు, గంధం సీతారామాంజనేయులు, మేనూరి సత్యన్నారాయణ, దంగేటి లక్ష్మణరావు, చల్లా అప్పారావు, నాట్ని కేదారేశ్వరుడు, ఎం. చిరంజీవి ప్రభృతులతో ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

కెనరా బ్యాంకుచే రుణాలు పంపిణీ

స్థానిక పర్యటకసంఘ సభ్యులకు పాడి పశువులు కొనుగోలుకు రు. 90 వేలు, వైకిళ్ళ కొనుగోలుకు మరో రు. 45 వేలు రుణాలను కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీ హాయురంగం ఈ నెల 13 న అందచేశారు.

ఈ సందర్భంగా పట్టణ పాలక పర్యటక సంఘం కార్యాలయం వద్ద పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు చల్లా అప్పారావు అధ్యక్షతన సభ జరిగింది.

సభలో శ్రీ మేనూరి సత్యన్నారాయణ, పాలక పర్యటక సంఘం కార్యదర్శి శ్రీ అర్మిశారావు, శ్రీ నల్లూరి వీరభద్రరావు ప్రసంగించారు.

పాల సంఘాధ్యక్షులు శ్రీ వడాల రామచంద్రరావు స్వాగతం చెప్పారు.

జటావల్లభుల లక్ష్మీనారాయణ శాస్త్రి మృతి

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు పండితులు శ్రీ జటావల్లభుల లక్ష్మీనారాయణశాస్త్రి (72 సం) నవంబర్ 9 తేదీ రాత్రి మృతి చెందారు. వీరికి ఇద్దరుకుమారులు, ముగ్గురు కుమార్తెలు, కార్యపున్నారు.

బస్ ప్రయాణీకుల సౌకర్యాలకై రు. 2½ కోట్లు మంజూరు

ఆర్. టి. సి. బస్సు ప్రయాణీకులకు షెల్టర్లు,విశ్రాంతి గదులు తదితర సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం రు. 2½ కోట్లు మంజూరు చేసిందని ముంగండలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ రోడ్లు రవాణాశాఖ మంత్రి శ్రీ చేదోలు హనుమయ్య తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆవతరణోత్సవం సందర్భంగా జరిగిన సభకు శ్రీ ఎస్. బి.ఎ.టి.కె. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

రాపులపాలెంలో 2, 3 నెంబర్లోపల ప్రయాణీకులకు షెల్టర్ నిర్మించవలసుందని మంత్రి హనుమయ్య తెలియచేశారు.

సభలో సహకార శాఖమంత్రి శ్రీ బిళ్ళ సుబ్బారావు ప్రసంగిస్తూ పంచాయితీరాజ్ సంస్థల ప్రత్యేక అధికారులు షెడ్యూలు కులాలకు, వెనుకబడిన తరగతుల వారికి ఇళ్ళ స్థలాలు, బంజరు భూములు పంచడంలో

పనామా ఒప్పందం కార్టర్ ప్రభుత్వానికి నైతిక పరీక్ష

పనామాసిటీ, నవంబర్ 22

పనామా కాలువపై స్వాధీనమైన ఒప్పందం పేరుతో పనామా అమెరికాలో కార్టర్ పాలన ప్రభుత్వానికి పరీక్ష కాగలదని పనామా విదేశాంగమంత్రి ఎస్కివెల్ లోయిడ్ అన్నాడు.

పనామాపై పాత ఒప్పందానికి కాలం చెల్లిందనీ మహాసభలో జరిగే స్పష్టమైన కొత్త ఒప్పందాన్ని మాత్రమే తాము అంగీకరిస్తామని అయన స్పష్టం చేశారు.

ఒప్పందం 73 వ వార్షికోత్సవ సందర్భంగా గత గురువారం జరిగిన విద్యార్థుల ప్రదర్శన ముగ్గురిని అయన ప్రసంగించారని న్యూయార్క్ సంస్థ ప్రెస్నాలుటిడా తెలిపింది.

విద్యార్థులు తమ నిరసనను మూడనగా ఒప్పందం ప్రతిని దగ్ధం చేశారు.

"అమెరికా ఏర్పరిణ వాడ యుగంనాటి అవశేషమే ఈఒప్పందం ఇది అమెరికాలో కార్టర్ ప్రభుత్వానికి నైతిక పరీక్ష" అని లోయిడ్ అన్నాడు.

అంతర్జాతీయ సంప్రదాయం, బర్నాబాదం సమస్యలు పై తాలుగుల సమస్యలతోలో

కలిసి స్పష్టమైన సూచన ఒప్పందాన్ని మాత్రమే ఒప్పుకుంటామని ప్రకటిస్తున్నాం.

"మేం మీకోసం కృషి చేస్తున్నాం. దాన్ని ఎలాంటి పరిస్థితులు, ఏమీ నేనలు లేకుండా, 2000వ సంవత్సరంనాటికి కాల్వ పన అధీనంలో ఉండే పద్ధతిలో సూచన తరాలకు ఉంటుంది" అన్నాడు.

కొత్త ఒప్పందంకై చర్చలకై పనామా వారు 1964 నుండిడుక్కిస్తున్నారు. ప్రస్తుత ఒప్పందంపట్ల కీలకమైన పనామా కాల్వ లీలాలు, ప్రదేశ ప్రాంతాలపై అమెరికా అధికారం శాశ్వతంగా ఉండుండి. ఆ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలు కూడా ఉన్నాయి. స్థావరాలను పెంచని కొలంగించి అమెరికా అధిపత్యాన్ని 2000 వ సంవత్సరం నాటికి ముగించాలని పనామా కోరుకుంటోంది.

"పనామాభూభాగంపై ఆ దేశసార్వభౌమత్వ అధికారాన్ని పూర్తిగా గౌరవించాలి" అని 1973 లో భద్రతా సంఘం చేసిన తీర్మానాన్ని నేటి ప్రభుత్వంతో అమెరికా అడ్డగించింది.

యం. ఇడి. డిగ్రీపరీక్ష

ఫస్టుక్లాసు : 1043 47 53 61 72 97

చైనా, తైవాన్‌ల విలీనీకరణకు చర్చలు

మావోత్సేతుంగ్ సూచన

వాషింగ్టన్, నవంబరు 22

చైనా తైవాన్‌ల శాంతియుత విలీనీకరణకు ఆ రెండు దేశాలు చర్చలుజరపాలని అమెరికా డెమొక్రాటిక్‌పార్టీ నాయకులు, చైనా వ్యవహారాల నిపుణుడు మైకేల్ హాన్సన్‌లు నిన్న సూచించారు.

సెప్టెంబరు 21 నుండి అక్టోబరు 12 వరకు చైనాలో తాము జరిపిన పర్యటనపై సమర్పించిన నివేదికలో అయన పై విధంగా తెలియజేశారు.

తైవాన్‌లో శాంతియుతమయిన సంబంధాల ఏర్పాటుకు ఆదేశంతో చర్చలు జరిపించుకు చైనా నాయకులు సుముఖతను వ్యక్తంచేశారని తెలిపారు. ఈ విషయంలో అమెరికా తైవాన్‌ను నిరుత్సాహపరచరాదని అన్నారు.

చైర్మన్ మావో త్సేతుంగ్ చైనా అంతర్గతంగిక ఏ ధోరణులో మార్పు వుంటుందని తాను భావించడం లేదని అన్నారు.

సూపరింటెండింగు ఇంజనీరు రహదార్లు, భవనములశాఖ, ఏలూరు సర్కిలు ఆఫీసు, ఏలూరు.

సవరణ నెం. 1

చిట్ టెండరు నోటీసు

నెం. 9/76-77 ది. 24-9-76

ఈ క్రింద సుదహరించిన పనులకు టెండర్లు ది. 17-11-76 న బదులుగా ఈ క్రింద తెలిపిన విధముగా మార్పు చేయుట మనునది

బదులు నెం.	పని వివరము
1.	ప్రక్కిలంక, కొయ్యలగూడెము రోడ్డు కి. మీ. 2/0 లో ప్రస్తుత ఐరిసా వంతెన స్థానే క్రొత్త వంతెన నిర్మించుట.
2.	చేబ్రోలు - దేవులపల్లి రోడ్డు కి. మీ. 30.60 నుండి 34.60 వరకు బి. టి. రెన్యువల్సు మొదలుగా ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.
3.	భీమడోలు - కామవరపుకోట రోడు కి. మీ. 19.00 నుండి 24.00 వరకు మెటలు రెన్యువల్సు, బి. టి. సర్‌ఫేస్ డ్రెస్సింగ్ మొదలుగా ప్రత్యేకమరమ్మత్తులు చేయుట.
4.	ఏలూరు - గుండుగొలను - కొప్పూరు రోడ్డు కి. మీ 27.00 నుండి 30.00 వరకు బి. టి. రెన్యువల్సు మొదలగు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.
5.	నిడదవోలు - యర్నగూడెం రోడ్డు కి. మీ. 12.00 నుండి 17.00 వరకు మెటలు రెన్యువల్సు. మరియు బి. టి. సర్ఫేసు డ్రస్సింగ్ మొదలుగా ప్రత్యేక మరమ్మత్తులు చేయుట
6.	చింతలపూడి - కామవరపుకోట రోడ్డు కి. మీ. 20.400 నుండి 23.921 వరకు మెటలు రెన్యువల్సు, బి. టి. సర్ఫేసు డ్రస్సింగు మొదలుగాప్రత్యేకమరమ్మత్తులు చేయుట.
7.	కండులపాడు - గంగినేని - ఎర్రపాలెం రోడ్డు కి. మీ. 0.00 నుండి 4.125 వరకూ అసగా జి. కొండూరు - మునగపాడుల మధ్య అభివృద్ధి చేయుట.
9.	కండులపాడు - గంగినేని - ఎర్రపాలెం రోడ్డు మునగపాడు గ్రామము నుండి కృష్ణా జిల్లా పరిహద్దు వరకు కి. మీ. 14.00 నుండి 23.80 వరకు అభివృద్ధి చేయుట.
	సబ్ వర్క్ : రీచ్ కి. మీ. 14.00 నుండి 18.00 వరకు అభివృద్ధిచేయుట.
10.	డి టో — *సబ్ వర్క్ :* రీచ్ కి. మీ. 18.00 నుండి 21.00 వరకు అభివృద్ధి చేయుట.
11.	డిటో — *సబ్ వర్క్ :* రీచ్ కి. మీ. 21.00 నుండి 23.80 వరకు అభివృద్ధి చేయుట.
13.	ఏలూరు - గుండుగొలను - కొప్పూరు రోడ్డు కి. మీ. 35.00 నుండి 38.121 వరకు అభివృద్ధి చేయుట.
	సబ్ వర్క్ : ఏలూరు - గుండుగొలను - కొప్పూరురోడ్డులో కి.మీ.63/2లో ప్రస్తుత రోడ్డు డిప్ స్థానే వంతెన నిర్మించుట.
(1)	టెండరు షెడ్యూల్సు కొరకు అప్లికేషన్లు స్వీకరించు కడపటి తేదీ 1-12-76
(2)	ది. 6-12-76 నుండి ది. 10-12-76 వరకు కార్యాలయము పని చేయు దినములలో టెండరు షెడ్యూల్సు యివ్వబడును.
(3)	టెండర్లు స్వీకరించు తేదీ : 14-12-76

మిగిలిన షరతులు మార్పులేదు.

(సం.) టి. శ్రీనివాసమేదలి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
అర్. అండ్ బి. ఏలూరు సర్కిల్, ఏలూరు.

Dipr 1899/76

యూకోబ్యాంక్ వ్యక్తుల చరిత్ర నం. 3

రీటాసేన్ కిచ్చిన సలహా చేకూర్చిన సత్ఫలితం.



రీటాసేన్. వుద్యోగం చేస్తున్న ఓ గృహిణి మరియు తల్లి, తన సేవింగ్స్ బ్యాంక్ అక్కౌంట్‌లో డబ్బు దాచుకుందుకు తరుచు బ్యాంకుకు వస్తూవుండేది. మూడేండ్ల క్రితం పారితోషికంగా వచ్చిన తన సొమ్మును డిపాజిట్ చేసుకుందుకు వచ్చింది. అలావచ్చినప్పుడే ఆమెకు 1500/- రూపాయలు వాయిగింతలు ఎలా అవుతాయో చూపించాము. మా డిపాజిట్ సర్టిఫికేట్ స్కీమ్ గురించి ఆమెకు చెప్పాము. రీటాసేన్ మా సలహా పాటించింది.

కొన్నేళ్ళు పోయాక, అన్నీ సవ్యంగా జరుగుతే, రీటాసేన్ కూతురి పెండ్లి అవుతుంది. సరిగ్గా ఆ సమయానికే యూకోబ్యాంక్ డిపాజిట్ సర్టిఫికేట్ సొమ్ము చేతికందుతుంది. అప్పుడు రీటాసేన్ తన కూతురికి ప్రత్యేక బహుమతి క్రింద సుమారు రూ. 6500/-, యివ్వగలదు-యిది మా సలహాపల్ల కలిగిన సత్ఫలితం.

కాబట్టి సొమ్ము దాచుకుంటే కలిగే లాభాలకు, యూకోబ్యాంక్ వారిని 6 వివిధ మార్గాలున్నాయి. నేడే మా బ్రాంచీల్లో ఓ దానిని సందర్శించండి.

తదితర లాభదాయకమైన యూకోబ్యాంక్ స్కీములు:

సేవింగ్స్ బ్యాంక్ అక్కౌంట్స్ స్కీమ్
మీ శక్తి మేరకు డిపాజిట్ చేయండి. ఏడాదికి 5 శాతం వడ్డీ లభిస్తుంది.

రెకరింగ్ డిపాజిట్ స్కీమ్
ప్రతినెలా ఎంతో కొంత సొమ్మును దాచుకొనే వారికి యిది చాలా వుత్తమం.

ఫిక్సెడ్ డిపాజిట్ స్కీమ్
పుష్కలంగా వడ్డీ చేతికందాలంటే దీన్ని మించిన స్కీము లేదు.

ఫిక్సెడ్ డిపాజిట్‌తో జోడించిన రెకరింగ్ డిపాజిట్ స్కీమ్
14.5 శాతం వరకూ వడ్డీ సంపాదించుకోండి.

**ఫిక్సెడ్ డిపాజిట్‌తో జోడించిన

రాజ్యాంగ సవరణ, లోక్‌సభ గడువు పొడిగింపుకు ఎ.ఐ.సి.సి. తోడ్పాటు

రాజకీయ తీర్మానానికి ఏకగ్రీవ ఆమోదం

జవహర్‌నగర్, నవంబర్ 21

రాజ్యాంగ సవరణలు, లోక్‌సభ గడువు పొడిగింపు, అత్యవసర పరిస్థితి కొనసాగింపులను బలపరిచే రాజకీయతీర్మానాన్ని ఎ.ఐ.సి.సి సమావేశం నేడు సాయంత్రం ఆమోదించింది.

రెండంతా జరిగిన చర్చలో 40 మంది పాల్గొన్నారు.

తీర్మానాన్ని సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ కాజీ లెంథన్ దోర్జీ ప్రతిపాదించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే ముగింపు ప్రసంగం చేశారు.

చర్చ జరిగిన ఆరు గంటల పాటు ఇందిరా గాంధీ హాజరై ఉన్నారు. అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా కొంత అస్వస్థత కలిగి లేనుకున్నప్పుడు చర్చను ఆమె నిర్వహించారు.

రేపటి సమావేశం అంతర్జాతీయ పరిస్థితి, ఆర్థిక రంగంపై చర్చిస్తుంది. నేటి సమావేశం శ్రీమతి గాంధీ ప్రసంగించిన అనంతరం సుమారు రెండున్నర గంటల ముందు రాజకీయ తీర్మానంపై చర్చ ప్రారంభమయింది.

మీసాకింద ముందు జాగ్రత్తగా నిర్బంధించడంపై భారత్‌లు విడుదల్చిన "పశ్చిమ ప్రజాస్వామిక" దేశాలను శ్రీ సిద్ధార్థశంకర్ రే ప్రస్తావించారు.

ముందు జాగ్రత్తకై నిర్బంధించేవన్నట్లు బ్రిటన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఐర్‌లాండ్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్‌లలో ఉన్నాయన్నారు. తమదేశం "పశ్చిమ ప్రజాస్వామిక దేశాల రాజ్యాంగాల నుండి మాత్రమే నేను ఉటంకించాను. ఎందుకంటే ముందుజాగ్రత్త నిర్బంధంపై దాడి వారినుండే వచ్చింది. వారికి మంచి దైనది మనకు మంచిది భావన్నదే వారి వాదనగా కనిపిస్తూంది. ఈ వైఖరి నాకు అర్థంకావడంలేదు అన్నారు.

తీర్మానంపై చర్చ

శ్రీ ఓం మెహతా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గత సంవత్సరం అత్యవసర పరిస్థితి ప్రకటించాల్సి వచ్చిన పరిస్థితులను, అనంతరం సాధించిన విజయాలను, ద్రవ్యోల్బణాన్ని అదుపుచేయడం, అన్నిరంగాలలో ఉత్పత్తి పెరుగుదల మొదలైన విజయాలను వివరించారు.

[శ్రీ మెహతా ప్రసంగం కొంత నిన్న యిచ్చాం సం॥]

కొన్ని ప్రతిపక్ష పార్టీలు సాగిస్తున్న జాతీయ వ్యతిరేక ప్రచారాన్ని ప్రస్తావించి రాజ్యసభ సుండి జనసంఘ్ సభ్యుడు శ్రీ బ్రహ్మానంద స్వామి, బహిష్కరించవలసి వచ్చిన పరిస్థితులను వివరించారు.

బ్రిటన్, అమెరికా, కెనడాలలో తన పర్యటన సందర్భంగా శ్రీమద్రహ్మణ్యస్వామిని జాతీయ వ్యతిరేక ప్రచారం సాగించనివ్వనిదానికి నిదర్శనంగా కొన్ని ఫొటో కాపీలను ఆయన చూపించారు.

నిర్బంధించబడిన ప్రతిపక్ష సభ్యులలో అనేక మందిని విడుదలచేయడం జరిగింది, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులెవరూ నిర్బంధంలో లేరని శ్రీ మెహతా చెప్పారు.

వార్తాపత్రికలపై కూడా ప్రీ సెన్సార్ షిప్‌ను తొలగించాలని చూర్గదర్శకసూత్రాలు పాటించాలని మాత్రమే కోరడం జరుగుతోందని ఆయన చెప్పారు.

అవసరమైనదానికంటే ఎక్కువ కాలం అత్యవసర పరిస్థితిని కొనసాగించాలని ప్రభుత్వం భావించడం లేదన్న ప్రధాని ప్రకటనను గుర్తుచేస్తూ ఏమైనా గతంలో వున్న స్వేచ్ఛ మాత్రం యిముందు వుండబోదని శ్రీ మెహతా స్పష్టం చేశారు.

ప్రతిపక్షలుచేసే అసత్య ప్రచారంపట్ల కాంగ్రెస్‌వాదులు అప్రమత్తతతో వుండాలని ఆ ప్రచారం వలలో పడిపోరాదని ఆయన హెచ్చరించారు.

హరియాణా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ మాట్లాడుతూ ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితిని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్న సమగ్ర పథకంగా రాజకీయ తీర్మానాన్ని అభివర్ణించారు. ప్రజల ధనాలను అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించటానికి ప్రభుత్వం, పార్లమెంట్ తీసుకున్న నాహసోపేతమైన చర్యలను ఆయన అభినందించారు.

యువకులలో కనిపిస్తున్న కూతన చైతన్యం, ఉత్సాహం, సంతోషాన్ని కలిగిస్తున్నదని, ఇది దేశాభివృద్ధికి దోహదం చేయుగలదని అన్నారు.

ఈశాన్య ప్రాంతానికి చెందిన రాష్ట్రాల ప్రతినిధులు తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు.

అరుణాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ జి పార్టిన్ ప్రసంగిస్తూ చాలా స్వల్ప కాలంలో తనరాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పలుపటిష్ఠ పెరిగిందని అన్నారు. శ్రీమతి గాంధీ నాయకత్వాన అభివృద్ధిని సాధించగలమన్న విశ్వాసం తమ రాష్ట్ర ప్రజలకు వుందని చెప్పారు.

హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులలో ఒకరు తన ఆగ్రహం వ్యక్తంచేస్తూ యువజన కాంగ్రెస్ ఎందుకు ప్రాధాన్యత యిస్తున్నదో వివరించారు.

జడుంబనిచుంబ్రణను పాటించడం ద్వారా ప్రజలకు అదర్శవంతంగా నిలవాలని లెజిస్లేచర్లను, పార్లమెంటు సభ్యులను, ఎ.ఐ.సి.సి. సభ్యులను అయన విజ్ఞప్తి చేశారు.

దీనితో పార్లమెంటు సభ్యులు శ్రీ హరికిషోర్‌సింగ్ మాట్లాడుతూ దేశ సమస్యలు పరిష్కారానికి ప్రతిపక్షాలు సానుకూలమైన దృక్పథాన్ని అవలంబించాలని అన్నారు.

కాంగ్రెసు నాయకులలో కలిసి పనిచేసే ధోరణి పెరుగుతోందని వారు ద్వారా పరిష్కారాన్ని కనుగొనాలని వారికి విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీకి చెందిన పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సవితా బెహన్ మాట్లాడుతూ తీర్మానాన్ని బలపరిచారు.

డి. ఎం. కె. నిషేధానికి డిమాండ్

పార్లమెంటు సభ్యులు శ్రీ ఓ. వి. అళగేశన్ మాట్లాడుతూ డి. ఎం. కె. విధానాలను ఖండించారు. నిషేధించబడిన కొన్ని పార్టీలు, సంస్థల కార్యకలాపాలకంటే డి. ఎం. కె. కార్యకలాపాలు భిన్నంగా లేవని అన్నారు.

ఇటీవల ఈ పార్టీ చర్యలు రాష్ట్ర ప్రజలను తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. అందుచేత డి. యం. కె. ను నిషేధిస్తూ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రతి కాంగ్రెసు కార్యకర్తకు ఏదో ఒక కర్తవ్యాన్ని నిర్దేశించాలని శ్రీమతి విద్యావతి చతుర్వేది (యం.పి.) అన్నారు. అత్యవసర పరిస్థితి ఫలితంగా కాంగ్రెసు కమిటీలు తమ స్థానాలకు రాజీనామాలు చేయడం ప్రారంభించడం లేదన్నారు.

15వ పార్టీ వారం ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎం. యస్. పరేనెట్కర్ నేడీ విషయం తెలిపారు. ఈ మందులను అనధికారికంగా అమ్మే వ్యక్తులను వీధులలో శిక్షించేందుకు చట్టాన్ని సవరిస్తామని చెప్పారు

ప్రస్తుతం ప్రభుత్వం ఏటా రు. 6 రు. 7 కోట్ల మందులు కొనుగోలు చేస్తోంది. బొంగతనాల వల్ల ఏటా 20 శాతం నష్టం వస్తోంది.

లెబనాన్‌కు రాష్ట్రపతి అభినందన

న్యూఢిల్లీ, నవంబర్ 21

లెబనాన్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అధ్యక్షుడు ఎలియస్ సార్కిస్‌కు అభినందిస్తూ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు సందేశం పంపారు.

భారత మహిళావిముక్తి ఉద్యమలక్ష్యం మగవారికివ్యతిరేకంగా పోరాడటంకాదు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టీకరణ

జవహర్‌నగర్, నవంబర్ 22

భారతదేశంలో మహిళల విముక్తి కొరకు జరిగే ఉద్యమం పురుషులను వ్యతిరేకంగా ఉద్దేశించబడింది కాదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడ అన్నారు.

దేశజనాభాలో సగ భాగంగావున్న మహిళల శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేందుకే ఉద్యమం ఉద్దేశించబడిందని ఈశాన్య మండల మహిళా సమావేశంలో మొన్నప్రసంగిస్తూ శ్రీమతి గాంధీ తెలిపారు.

మహిళలచేవున్న యీ శక్తి సామర్థ్యాలను నిర్లక్ష్యం చేస్తే దేశం వెనకంగానే మిగిలి పోతుందని చెప్పారు. భారత దేశానికి మహిళ ప్రధాన మంత్రి, మహిళా ముఖ్య మంత్రులు, ఇద్దరు మహిళా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు వున్నప్పటికి కాంగ్రెసుకు మహిళలు సహాయం చేసే విధంగా చేయడంలో పురోగతి సాధించలేక పోవడం దురదృష్టకరం అన్నారు.

ఎన్నికలు జరిగినప్పుడు చూస్తామే ప్రచారం కొరకు మహిళల ప్రాధాన్యతను పార్టీ గుర్తిస్తుంది. ఎన్నికల అయిపోయిన వెంటనే మహిళలు చాలా ఎక్కువగా గొడవలు చేస్తారు అనే వైఖరి అనుసరిస్తున్నారు. మహిళల పట్ల యీ వైఖరి మంచిది కాదు. స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు ఎనలేని తీరులోని పాత్రను నిర్వహించారు.

"ఈనాడు దేశాన్ని పటిష్టం చేసుకోవలసిన అవసరం ఎంతైన వున్నది. పురోగతి పథంలో ఎదుటమ్మే చెడు సాంప్రదాయాలు పోరాటం జరిగాలి. ఈ సాంప్రదాయాలలో గతంలో మంచివి కావచ్చు. అయితే యిప్పుడు పనికిరానప్పుడు వాటిని వదిలించుకోవాలి" అని శ్రీమతి గాంధీ పేర్కొన్నారు.

నిత్య జీవితంలో మహిళల పాత్రను ప్రస్తావిస్తూ తమ చుట్టు ప్రక్కల ప్రాంతాలను పరిశుభ్రంగాను, ఆరోగ్యకరంగాను వుంచడం ద్వారా మహిళలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బారువా సందేశమిస్తూ ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించే 44 వ రాజ్యాంగ సవరణకు ఎ.ఐ.సి.సి. సమావేశాలు పూర్తి దోహ్దపడు నిర్వహణవాన్ని వ్యక్తం చేశారు.

ఈ సావనీరులో వివిధ కాంగ్రెసు నాయకుల వ్యాసాలు, సందేశాలు వున్నాయి.

అవకాశవాద శక్తులకు దూరంగా విద్యార్థి ఉద్యమం

శ్రీ సంజయ్‌గాంధీ విజ్ఞప్తి

జవహర్‌నగర్, నవంబర్ 22

దేశంలో పాఠశాల, కాలేజి, యూనివర్సిటీ స్థాయిలో గల విద్యార్థి ఉద్యమాన్ని పరిశుభ్రంచేయాలని, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్‌లో పరతత్వ సంస్థలు చొచ్చుకురాకుండా అప్రమత్తతతో వుండాలని శ్రీ సంజయ్ గాంధీ జాతీయ విద్యార్థిసంఘాన్ని కోరారు.

సభ్యత్వ ఉద్యమంలో ఈ విషయాన్ని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ ప్రతిపక్ష పార్టీలు ప్రత్యేకంగా పరతత్వ పైబరిగిలపార్టీలు ఎమైనారే గట్టిగా తమ రాజకీయాలను రుద్దాలని వైఖరిలో ఉంటే వారి చూపలను పసిగట్టి విద్యార్థి స్థాయిలో సంస్థ జరిహీనపడుతుందని అన్నారు.

ఢిల్లీ, జిల్లాస్థాయిల్లో కమిటీలు నిర్మించేటప్పుడు విషయాన్ని అలోచించవలసిన అవసరం లేదని అన్నారు.

ప్రభుత్వం విద్యార్థులకు సహకరించడం చూడటం, విద్యార్థుల సంక్షేమంలో ఆసక్తి లేని వారిలు వారిని వినియోగించుకుంటా చూడాలని కోరారు.

పనర, పాఠశాలలు, కాలేజీలు పరిమితమైన ఆ సంస్థల్లో గట్టి కార్యక్రమాలను తయారు చేయాలని ఆయన కోరారు.

పాఠశాల స్థాయిలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్‌కు గట్టి పునాదులు వేసుకోవడం ద్వారా నిర్మాణాత్మకమైన, శక్తివంతమైన విద్యార్థి ఉద్యమాన్ని యూనివర్సిటీ స్థాయి వరకు నిర్మించడం సాధ్యపడుతుందని అన్నారు.

జిల్లా, జిల్లా స్థాయిలకు విస్తరించడం జరిగితే నేషనల్ స్టూడెంట్స్ యూనియన్-యూత్ కాంగ్రెస్‌ల మధ్య నెలకు ఘర్షణకు దారితీయవచ్చునని, ఆ ఘర్షణను అవకాశవాద శక్తులు వినియోగించుకొనే అవకాశం వుందని అన్నారు.

సక్రమ నిర్వహణను సాధించుటకు కేంద్ర స్థాయిలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్, యూత్ కాంగ్రెస్‌లమధ్య సన్నిహిత సమన్వయం వుండాలని అన్నారు.

యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి అంబికాసోని మాట్లాడుతూ అవకాశవాద రాజకీయ శక్తులు విద్యార్థులను వాడుకోకుండా అప్రమత్తతతో వుండాలని కోరారు.

ఈ శక్తులు గతంలో విద్యార్థులను దుర్వినియోగపరుచుకున్నాయని, అత్యవసర పరిస్థితి మరింత సడలినతరువాత తిరిగి అదే ప్రయత్నం చేయవచ్చునని అన్నారు.

రాజకీయాలు గతంలోలాగా అధికార దృష్టితోగాక పనిచేయాలని దృష్టిలోకి పూర్వదాడానికి ప్రధాని శ్రీమతి గాంధీ, శ్రీ సంజయ్‌గాంధీ ప్రయత్నిస్తున్నారని. తక్కువ వ్యయ నిర్వహణలో యూత్ కాంగ్రెస్ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ప్రముఖ పాత్ర నిర్వహించాల్సి వుందని అన్నారు.

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులు కుమారి గీతాంజలిశర్మ మాట్లాడుతూ తమ సంఘం యూత్ కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధాలతో పనిచేస్తుందని, భవిష్యత్‌లో అవకాశవాద శక్తులు విద్యార్థులను వాడుకోకుండా చూడడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

ప్రతిపక్షాలకు సిరిమావో హెచ్చరిక

కొలంబో, నవంబర్ 21

శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో వుందని, క్రమశిక్షణారాహిత్యాన్ని, దుష్టరాహిత్యాన్ని అరికట్టేందుకు తన శక్తికొలది పనులు తీసుకోగలదని శ్రీలంక ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారు నాయకే "ప్రతిపక్షాలను" హెచ్చరించారు.

ఈమధ్యనట్ల అపే విధానాన్ని వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి నిష్పక్షపాతంగా విచారణ జరుపుతామని, వాస్తవాలను దాచబోమని అన్నారు. కొన్ని రాజకీయ శక్తులు ఈ పరిస్థితిని తమ స్వప్రయోజనాలకు పనియోగించుకొనేందుకు ప్రయత్నించడంపట్ల విచారాన్ని వ్యక్తం చేశారు.

విజయవాడలో ద్వారం పర్వంతి

ఈ నెల 25 న

విజయవాడ, నవంబర్ 21

ప్రముఖ వయోలిన్ విద్వాంసులు కీ॥శే॥ ద్వారం వెంకటస్వామి నాయుడు 12 వ వర్ధంతి ఉత్సవాలను నిర్వహించాలని సంగీత నాటక అకాడమీ నిర్ణయించింది. ఈ నెల 25 వ తేదీన స్థానిక రాంబరీ ఆడిటోరియంలో ఈ ఉత్సవాలు జరుగుతాయి.

శ్రీ పంగళంపల్లి బాలమురళీకృష్ణ ఉత్సవాలకు ప్రధాన అతిథిగా హాజరౌతారు. రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్షత వహిస్తారు.

మందుల చోరీ నిరోధానికి కొత్త పథకం

పూనే, నవంబర్ 21

ప్రభుత్వ మందుల సంస్థలనుండి పెద్ద ఎత్తున సాగుతున్న దొంగతనాలు నిరోధించేందుకు కొత్తపద్ధతిని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది.

ఈ పద్ధతి మేరకు ప్రభుత్వమే ఉత్పత్తిదారులనుండి పెద్దమొత్తాల్లో మందులు కొని, తిరిగి పాకింగ్ చేసి సొంత లేబిల్ ముద్ర వేస్తుంది. దానిపై మందులు అత్యుత్తమైన పేరు వుంటుంది తప్ప బ్రాండ్ పేరు వుండబోదు దీనివల్ల సంస్థలు కాపందా వెలువల అనధికారికంగా అమ్మకాలు సాధ్యంకావు.

15వ ఫార్మాసీ వారం ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎం. యస్. పరేనెట్కర్ నేడీ విషయం తెలిపారు. ఈ మందులను అనధికారికంగా అమ్మే వ్యక్తులను వీధులలో శిక్షించేందుకు చట్టాన్ని సవరిస్తామని చెప్పారు

ప్రస్తుతం ప్రభుత్వం ఏటా రు. 6 రు. 7 కోట్ల మందులు కొనుగోలు చేస్తోంది. దొంగతనాల వల్ల ఏటా 20 శాతం నష్టం వస్తోంది.

లెబనాన్‌కు రాష్ట్రపతి అభినందన

న్యూఢిల్లీ, నవంబర్ 21

లెబనాన్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అధ్యక్షుడు ఎలియస్ సార్కిస్‌కు అభినందిస్తూ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు సందేశం పంపారు.

లెబనాన్‌లో సిరియా సేనచే ఆయుధ విసర్జన కార్యక్రమం

బీరుట్, నవంబర్ 21

లెబనాన్ లోని పెద్ద రేవు నగరాలు ట్రిపోలీ, సిడాన్‌లను సిరియా సేనలు టాంకులు నేడుఆక్రమించుకుని దేశమంతటా ఆయుధ విసర్జన కార్యక్రమం ప్రారంభించాయి.

అరబ్‌లీగ్ శాంతి నిర్వాహక దళంగా వచ్చినయీసేన ఈ రెండు పెద్ద నగరాలనూ ఎలాంటి ప్రతిఘటనకు లేకుండా ఆక్రమించుకున్నాయి. దేశంలోని మూడో అతి పెద్ద కర్మాగారాలన్నీ ఈ రెండు నగరాలలోనే వున్నాయి.

ఈ ఆక్రమణలో దాదాపు మొత్తం లెబనాన్ అంతా సిరియా సేన ఆధీనంలో కొచ్చింది. దక్షిణాన తాము ఆక్రమించుకున్న భాగంలోకి అరబ్ సేన ఏది వచ్చినా సహించబోమని ఇజ్రాయిల్ ప్రకటించింది.

ఆయుధాలు తీసుకువెళ్ళే అన్ని పర్మిట్‌లను బీరుట్‌లోని శాంతి నిర్వాహక అధికారి రద్దుచేసింది. పైనిషేధం తప్పనిసరి అని ఎలాంటి ఆయుధంతో కనిపించినా వారిని అరెస్టుచేసి, సైనికకోర్టులో శిక్ష విధిస్తామని ప్రకటించింది.

అంతర్యుద్ధం సాగిస్తున్న ఇరువర్గాల సేనలనుండి భారీ శతఘ్నులు, రాకెట్‌లు, మరణపాశులు, విమాన విధ్వంసక సామగ్రి గన్‌బోట్‌లు స్వాధీనం చేసుకుంటామని వెల్లడించింది.

85 మందికి సర్కారియా కమిషన్‌చే నోటీసుల జారీ

అఫిడవిట్ లప్పై స్టేట్ మెంట్‌లు దాఖలు చేయాలని

న్యూఢిల్లీ, నవంబర్ 21

మాజీ డి యం. కె. ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, కొంతమంది ఆయన మంత్రివర్గ సహచరులకు ఇచ్చిన చేయబడిన 23 అరోపణలలో రండింటికి సంబంధించి డిసెంబర్ 10 లోగా అఫిడవిట్‌లు సంబంధించిన స్టేట్ మెంట్‌లు దాఖలు చేయవలసిందిగా 85 మందికి సర్కారియా కమిషన్ నోటీసులు జారీచేసింది.

కాంజీవరం మార్కెటింగ్ ఫెడరేషన్ అప్పటి అధ్యక్షుడు శ్రీ ఏ. ఎస్. త్యాగరాజ మొదలియార్ ఫెడరేషన్‌కు చెందిన రు. 2 కోటి ధనాన్ని దుర్వినియోగం చేయడం, శ్రీ ముదలియార్, యితర ఫెడరేషన్‌సభ్యులు తప్పించుకోవడానికి ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, మాజీ సహకార మంత్రి శ్రీ ఎస్. పి. అదితనార్‌ల పాత్రకు సంబంధించి కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ యం. కల్యాణసుందరం, ఎ. డి. ఎం. కె. నాయకులు శ్రీ యం.జి. రామచంద్రన్‌లు దాఖలు చేసిన అరోపణకూడా పై రెండు అరోపణలలో వుంది.

తిరునల్వేలిజిల్లా శ్రీ వైకుంఠంలో వల్లనాడు భూమి అభివృద్ధి బ్యాంకు డి.ఎం.కె. కు చెందిన బ్యాంక్ అధికారి రు. 22 లక్షలు తీసుకోవడానికి సంబంధించిన అరోపణ రెండవది. నాటి సహకార మంత్రి ఆదేశంపై ఆ బ్యాంక్ అధికారి ఆ మొత్తాన్ని తీసుకున్నట్లు ఫిర్యాదు చేసినవాడు అరోపించాడు.

ఒరిస్సాలో బాలనేరాల పెరుగుదల

కటక్, నవంబర్ 20

ఒరిస్సాలో గృహహింసలు, అశ్లీల చలన చిత్రాల మూలకంగా బాలనేరాలు ప్రత్యేకించి 16-21 సంవత్సరాల మధ్య వయస్సుగల బాల నేరాల ఎక్కువైనట్లు రాష్ట్ర పోలీసు క్రైం బ్రాంచి సమీక్షలో వెల్లడైంది.

బాలనేరాలు పెరగడానికి విద్యాసంస్థలు, టీచర్ల కఠిన ప్రవర్తన కారణమని కూడా ఆ సమీక్షలో తెలుపబడింది.

1975లో 6గురు బాలికలతో సహా 603 మంది బాలనేరస్తులను శిక్షలు పడగా 1973 లో 611 మందికి 1974 లో 480 మందికి శిక్షలు పడ్డాయి.

కటక్, భువనేశ్వర్‌లాంటి పట్టణ ప్రాంతాల్లో బాలనేరస్తుల జేబదల ఎక్కువగా వుంది. వారు సాధారణంగా దొంగతనాలు, జేబులు కొట్టడం, మోసం, దాడులు చేస్తుంటారు.

బాల నేరాలు తగ్గడానికి బాలల చట్టం ప్రకటించాలని, బాల నేరస్తులను ప్రత్యేక జైళ్ళలో వుంచాలని, బాల నేరస్తులను ప్రొబేషన్‌పై జైళ్ళ నుండి విడుదల చేయాలని, రాష్ట్రంలో సంస్కరణ పాఠశాలలో కుటుంబవాతావరణం నెలకొల్పాలని ఇంకా అనేక సూచనలు ఆ సమీక్షలో చేయబడ్డాయి.

ఇంచుమించు అన్ని రాష్ట్రాలలో బాలల చట్టాలు ప్రకటించబడి, బాల నేరస్తులను ప్రత్యేక కోర్టుల్లో విచారించటం జరుగుతున్నదని పేర్కొనడం జరిగింది.

ఒరిస్సాలో ఒకే ఒక బాల నేరస్తుల జైలు వున్నది. ఇందులోనే ఇతర నేరస్తుల్నికూడ వుంచడం జరుగుతున్నది. అదేవిధంగా ఇతర జైళ్ళకూడా మామూలు జైళ్ళతో బాల నేరస్తులను వుంచడం జరుగుతున్నది. అందుచేత బాల నేరస్తులకు ప్రత్యేక జైళ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. అంతేగాకుండా బాల నేరస్తులను సంస్కరించడానికి తగిన అర్హతయుండూ ఒరిస్సాలో లేకపోవడం చేత, వారిని దీపాలుగల హజారీబాగ్ పంపడం జరుగుతున్నదని ఆ సమీక్షలో పేర్కొనబడింది.

తడిసిన ధాన్యం ఉప్పుడు బియ్యంగా మార్చుటకు సాయం

మంత్రి శ్రీ హనుమయ్య హామీ

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబర్ 21

ఇటీవల అత్యధిక వర్షాల వలితంగా తడిసిన ధాన్యాన్ని ఉప్పుడుబియ్యంగా మార్చి, నష్టం తగ్గించుటకు ప్రయత్నిస్తానని, రవాణా శాఖామాత్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్య రాష్ట్ర అవతరణ దినోత్సవాల ముగింపు సభలో రైతులకు గుంటూరులో హామీ యిచ్చారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవాల ముగింపు సభ నిన్న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర కళాశాల మందిరంలో జరిగింది.

జిల్లా జడ్జి శ్రీ జి. రామానుజులునాయుడు అధ్యక్షత వహించారు.

రవాణాశాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య తమ ప్రసంగంలో, బహిరంగ వర్తకాలవారికి తోడ్పడు సహకారాలను చేపట్టి వారి అభివృద్ధికి కృషి చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు విజ్ఞప్తి చేశారు.

మిగులు భూముల పంపిణీ

ఈ సందర్భంలో మంత్రి శ్రీ హనుమయ్య గరిష్ఠ భూ పరిమితి చట్టం ప్రకారం నష్టిన మిగులు భూమిలో 1563 ఎకరాలు 1822 మందికి, 840 ఎకరాల ప్రభుత్వ బంజరును 254 మందికి పంపిణీ చేశారు.

200 ఎకరాల స్థలాన్ని 2,719 కుటుంబాలకు నివాస స్థలాలుగా ఇచ్చారు.

ఇదే సందర్భములో 4 లక్షల 34 వేల 8 వందల రూపాయలు స్వయం ఉపాధి ఏర్పరచుకొనుటకు 263 మందికి ఇచ్చారు.

గిరిజన కార్పొరేషన్ 5 వేల రూపాయలు బీదరికపు పైబరి రిక్షాలను గిరిజనులకు మంత్రిద్వారా అందజేశారు.

మంత్రి శ్రీ హనుమయ్య 11 వేల రూపాయలు అడ్వాన్స్ కాప్ గ్రాంటును 31 మంది ఎస్.సి. సర్టిఫికేట్‌లను ఇచ్చారు.

గుంటూరు జిల్లా ప్రగతిని వివరించు నివేదికను జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. కుప్పురావు చదువుతూ కోటి 39 వేల 920 రూపాయలు వివిధ సంస్థల ద్వారా బలహీన వర్గాల వారికి సరఫరా యిచ్చామని, బలహీన వర్గాలకు రుణమిచ్చితోడ్పడుటలో గుంటూరు జిల్లా 3 కోట్లరూపాయలను అధిగమించినదని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. కుప్పురావు తమ నివేదికలో 72 వేల ఎకరాలు ప్రభుత్వ భూమి ఇంతవరకు పంచినట్లు, 36.1 శాతం అర్హులయిన వంపకులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించుకున్నారని వివరించారు.

శాసనసభ్యులు శ్రీ యర్లపాటి వెంకట్రావు, శ్రీ రాజగోపాలరెడ్డి మున్నగు వారు మంత్రి శ్రీ హనుమయ్యకు ముందు మాట్లాడారు.

అనంతరం 20 సంవత్సరాల ప్రగతిని, 20 అంశాల పథకాన్ని కీర్తిస్తూ జరిగిన కవితా గోష్ఠిలో 30 మంది కవులు పాల్గొని తమ కవితా ఖండికలను చదివారు.

అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

క్రీడారంగం

బెంగుళూరు టెన్నిస్ టోర్నమెంట్పు నుండి శ్రీ అమృతరాజ్ విరమణ

బెంగుళూరు, నవంబరు 21

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న గ్రాండ్‌ప్రిక్స్ టెన్నిస్ టోర్నమెంట్పు నుండి ప్రముఖ భారత టెన్నిస్ ఆటగాడు శ్రీ విజయ అమృతరాజ్ అస్వస్థత కారణంగా విరమించుకున్నారు.

అఖిలభారత లాన్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ విఠోబాస్ నడిక్కడి సమాచారం తెలిపారు. విషయం తెలియగానే డిసెంబర్ 3 వ రేదీ నుండి భారత జాతీయ పర్యటన జరిగే దేవిందర్ బోటీలో విజయ అమృతరాజ్ పాల్గొనగలరని అయన తెలిపారు.

శ్రీ విజయ అమృతరాజ్ కు వెన్ను భాగంలోని కండరాల్లో వచ్చిన నొప్పికి మద్రాసులో చికిత్స పొందుతున్నారు.

బెంగుళూరులో జరిగే టెన్నిస్ టోర్నమెంట్స్ నుండి శ్రీ విజయ అమృతరాజ్ విరమించుకోవడంతో కళావిహీనమైపోయింది.

అయన ప్రపంచ అదుగాళ్ళలో పేరు పొందినవాడు. 1973 లో ఢిల్లీలో జరిగిన గ్రాండ్‌ప్రిక్స్ టోర్నమెంట్పుకు శ్రీ అమృతరాజ్ ప్రారంభోత్సవం చేశారు.

కర్నూలు రేంజి పోలీస్ వార్షిక క్రీడోత్సవాలు

కడప, నవంబర్ 19

కడప స్టేడియంలో నవంబర్ 10 నుండి 4 వ తేదీ వరకు జరిగిన కర్నూలు రేంజి వార్షిక పోలీస్ క్రీడల పోటీలలో కర్నూలు పోలీసు ఛాంపియన్ షిప్ షీల్డును గెలుచుకుంది. కడప పోలీస్ ఉత్తమ అథ్లెటిక్ షీల్డును గెలుచుకుంది. చివరి రోజు ఉత్సవాలకు రాష్ట్ర క్రీడల, పశుసంవర్ధక మంత్రి డాక్టర్ సి.హెచ్. దేవానందరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. సంజీవరావు అధ్యక్షత వహించారు. పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ టి. ఎస్. రావు ప్రసంగించారు. అంతకుముందు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎ.పి. లాజస్ స్వాగతం చెప్పారు. శ్రీమతి దానుపులీరావు బహుమతులను ప్రదానం చేశారు.

స్విమ్మింగ్‌పూల్‌కు మంత్రి దేవానందరావు ప్రారంభోత్సవం

కర్నూలులో

కర్నూలు, నవంబరు 21

అంతర్జాతీయ స్థాయిలోనాట్నిలో మొదటి దైన రు. 2.75 లక్షల ఖర్చుతో నిర్మించిన స్విమ్మింగ్‌పూల్‌ను ఆంధ్రప్రదేశ్ టూరిజం, గ్రంథాలయాల శాఖమంత్రి డాక్టరు సి. హెచ్. దేవానందరావు నేడు ప్రారంభోత్సవం చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర క్రీడాసంస్థలు, ప్రజలు అందచేసిన విరాళాలతో ఈ స్విమ్మింగ్‌పూల్ నిర్మించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కలెక్టర్ శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

జగ్గంపేటలో జిల్లా క్రీడలు

పెద్దాపురం, నవంబర్ 19

పె

ఉపహారగానాలు చేసేవారికి చక్కని సమాధానం

సోవియట్-యుగోస్లావియా సంయుక్త ప్రకటన ప్రాముఖ్యంపై ప్రావ్దా వివరణ

మాస్కో, నవంబరు 21

రెండు ప్రభుత్వాల మధ్య పైరుగాలి పీల్చి ఉపహారగానాలు చేసే వారికి ఇటీవల విడుదలైన సోవియట్-యుగోస్లావియా సంయుక్త ప్రకటన చక్కని సమాధానమేనని ప్రావ్దా స్పష్టీకరించింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ యుగోస్లావియా పర్యటనముగిసిన సందర్భంగా సంయుక్త ప్రకటనలోనికి చేర్చిన విషయం పాఠకులకు తెలియచేసింది.

దేశాల మధ్య భేదాభిప్రాయాలున్నాయని ఎవరైనా ఆ ప్రకటనను జాగ్రత్తగా అర్థం చేయాలని ప్రావ్దా వ్యాఖ్యత రాస్తూ, తర్కబద్ధతను విస్మరించి అవతిస్థాకరమైన యత్నాలకు పాల్పడే వారికి ప్రావ్దా నిశితంగా సమాధానం చెప్పింది.

అన్నిటికీ అంతర్జాతీయ సమస్యలపై సోవియట్ యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీల నాయకుల అభిప్రాయం ప్రముఖంగా ఉపయోగపడగలదని ప్రావ్దా వ్యాఖ్యకు ప్రస్తావిస్తూ సోవియట్ పత్రిక నోవోస్తి వెల్లడించింది.

"మన మధ్య బంధాలను పాడించే అంశాలు సోవియట్ యుగోస్లావియా చర్చల్లో పాల్గొనడం జరిగిందని, ఈ చర్చల ప్రభావం వ్యాపితంగా ఆనందాన్ని కలిగిస్తుందని ఆ వారపత్రిక పేర్కొన్నది. ఉభయ దేశ నాయకుల చర్చల సారాంశాన్ని ప్రచురించని విదేశ పత్రికలను సోవియట్ పత్రికలు ప్రముఖంగా ప్రస్తావించాయి.

సోషలిస్టు ప్రపంచ పటిష్ఠత కోసం సోవియట్ యూనియన్ పడుతున్న నిర్విరామ ఆందోళనను బ్రెజ్నెవ్ పర్యటన వ్యక్తం చేస్తున్నదని బల్గేరియా పత్రిక నోవ్దా ఆర్మియా స్పష్టీకరించింది.

ఫిలిప్ ఆగీకి బహిష్కరణ ఉత్తరువు

లండన్, నవంబరు 22

లాటిన్ అమెరికాలోను, ఇతర దేశాల్లోను అప్రతిష్ఠాకరమైన సి.ఐ.ఎ. కార్యకలాపాలను బహిర్గతం చేస్తూ అనేక గ్రంథాలు రాసిన ఫిలిప్ అగీ ఆదివారం బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువు అందచేశారు.

బ్రిటన్ రక్షణ వ్యవస్థకు హానికరమైన సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నించాడన్న ఆరోపణపై ఆయనకు బహిష్కరణ ఉత్తరువు అందచేశారు.

బ్రిటన్‌లో సి. ఐ. ఎ. కార్యకలాపాలను లోకానికి వెల్లడిస్తూ పలు పత్రికలకు వ్యాసాలు రాసిన ప్రముఖ అమెరికన్ జర్నలిస్టు హార్వెన్ బాలీకు కూడా యిటీవల బ్రిటిష్ ప్రభుత్వం దేశ బహిష్కరణ ఉత్తరువు అందజేసింది.

(పి. ఎన్. ఎస్.)

సంక్షిప్తవార్తలు

సోవియట్‌కు రు. 90 లక్షల ట్రక్కులు ఎగుమతి

గోర్డెజ్ కంపెనీచే

న్యూఢిల్లీ, నవంబర్ 22

భారత్‌లో మొదటి సోవియట్ యూనియన్ జాతీయ ఎగ్జిబిషన్‌లో పాల్గొంటున్న ఒక భారత్ సంస్థ విన్న పోర్క్‌లిఫ్టు ట్రక్కులు ఎగుమతికి సోవియట్ నుండి రు. 90 లక్షల ఆర్డర్లను సంపాదించింది.

దీనికి సంబంధించిన విన్న ఎగ్జిబిషన్‌లోనే మెషిన్ ఇంపోర్ట్ మాస్కో, గోర్డెజ్, బోయూనీ కంపెనీల మధ్య ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

జిప్‌కోవ్ సోఫియా చేరిక

సోఫియా, నవంబరు 22

భారతదేశంలో ఏడు రోజులపాటు పర్యటనను ముగించుకుని బల్గేరియా అధ్యక్షులు టోడర్ జివ్‌కోవ్ నిన్న సోఫియాకు చేరుకున్నారు.

లెబనాన్ సరిహద్దులపై ఇజ్రాయిల్ కాల్పులు

బీరుట్, నవంబరు 22

లెబనాన్ దక్షిణ సరిహద్దులలో గల రాష్ట్రాలపై ఇజ్రాయిల్ సైనికులు నిన్న మూడు గంటల పాటు కాల్పులు జరిపారని బీరుట్ రేడియో తెలియజేసింది.

కాల్పులలో పౌరులు మరణించారని తెలిపింది. వివరాలు తెలియజేయలేదు.

ఫ్రాన్స్ పార్లమెంట్ ఉప ఎన్నికలు

పారిస్, నవంబర్ 22

ఫ్రాన్స్‌లో నిన్న జరిగిన రెండు పార్లమెంటరీ ఉప ఎన్నికలలో అధ్యక్షుడు వాలెరీ గిస్కార్డ్ డిఎస్టింగ్ మద్దతుదార్లు అతికష్టం మీద గెలుపొందారు.

మరో ఉప ఎన్నికలలో ప్రతిపక్ష సోషలిస్టుపార్టీ అభ్యర్థి అంద్రేవేటిస్కో గెలిపొందారు. బిజారాలాయిస్ వైన్ జిల్లాలో మాజీ ప్రభుత్వమంత్రి అధ్యక్షుని ఇండిపెండెంట్ రిపబ్లికన్ పార్టీ సభ్యుడు అయిన గిలార్ట్ దూత్రేసు అయన ఓడించారు.

పశ్చిమ గుత్తసంస్థల పెత్తనం

ఇండొనీషియాలో

జకార్తా, నవంబరు 22

ఇండొనీషియాలో ఇప్పటికీ అమెరికా, జపాన్, తదితర పశ్చిమ యూరప్ దేశాల గుత్తసంస్థల నయావలస కార్యకలాపాలు విస్తరిస్తూనే ఉన్నాయి.



'డ్రా' నిర్వహిస్తున్న జనరల్ మేనేజర్ శ్రీ కె. యస్. బాలసుబ్రహ్మణ్యం : వేదికపై ఎడమనుండి మూడవవారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. ఆర్. దోషి

గుజరాత్ సేవింగ్స్‌వారి వెంకటేశ్వరాగ్రూప్ తొలి "డ్రా"

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు నవంబర్ 22

గుజరాత్ సేవింగ్స్ సంస్థలోని "వెంకటేశ్వర గ్రూప్" లోని 24,999 మంది సభ్యుల ఎకౌంట్ నెంబర్లతో విన్న స్థానిక జైన్ భవన్‌లో తొలి "డ్రా" ఉత్సవాన్ని జరుపుకున్నారు.

ప్రేక్షకుల నుండి నడువరు వేదికపైకి వెళ్ళి లక్కి నెంబర్లు తీశారు.

మొదటి బహుమతి రూ. 5000 అనగదు, వరంగల్ జిల్లా జనగాంకు చెందిన కొడితల కృష్ణకు లభించింది.

సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ కె.యస్. బాలసుబ్రహ్మణ్యం స్వాగతం చెపుతూ రాష్ట్రంలో 50 వేల మందిసభ్యులుగా చేరారని 2000 మంది ఏజెంట్లు పని చేస్తున్నారని తెలిపారు.

ఈ ఉత్సవానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దత్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మధ్యతరగతికి చెందిన కుటుంబాలవారు నుండి వివిధ పొదుపు పథకాల ద్వారా నిధులు సేకరించడంతోబాటు, వారికిపొదుపు చేసుకున్న మొత్తంతోబాటు, ప్రోత్సాహకరమైన నగదు బహుమతులను కూడా ఇస్తున్నామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. ఆర్. దోషి తెలిపారు.

వెంకటేశ్వరా గ్రూప్ మొదటి "డ్రా" ఫలితాలు :

మొదటి అదనపు బహుమతి రు. 5 వేల రూపాయలు.

ఎకౌంట్ నెంబర్ 23,843 గల సభ్యునికి లభించింది

రు. 3000/-ల బహుమతి 23886,

రు. 2100/-ల బహుమతి 07364.

రు. 700/-ల బహుమతులు రెండు. నెంబరు 18,731, 03,622 లకు.

రు. 500/-ల బహుమతులు రెండు. నెంబరు 23 518, 18,146 లకు లభించాయి.

"కామన్ ప్రైజ్" లు రు. 1000 లు. నెంబరు 01578 లకు లభించగా, రు. 500/-లు నెంబరు 18516కు లభించాయి.

ఇవిగాక సభ్యుని ఎకౌంట్ నెంబర్లు చివర రెండు అంకెలు '28', కాని '63' కాని వున్న 2 వేల మందికి 10 రూపాయల బోనస్ లభిస్తుంది.

మొత్తం 4 999 మంది ఈ గ్రూపులో సభ్యులు వున్నారు.

గతంలో నిర్వహించిన వెంకటేశ్వరా, కృష్ణా గ్రూపుల్లో చేరలేకపోయిన వారి సౌకర్యార్థం నిర్వాహకులు బాలాజి, బిన్నీల్లా గ్రూప్‌లను ప్రవేశ పెడుతున్నట్లు ఎకటించారు.

ఈ రెండువత్సరాలలో మరో 50వేలమంది సభ్యులను 45రోజులలో చేర్చించాలని సంస్థ నిర్ణయించుకొన్నట్లు శ్రీ దోషి తెలిపారు.

శ్రీ చావన్

(1 వ పేజీ తరువాయి)

ఆశాభావం వ్యక్తం చేశారు.

స్వావలంబన

"సమిష్టి స్వావలంబనను ప్రస్తావిస్తూ తమ ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం నిలుపుకోడానికి మరింత అభివృద్ధి చెందడానికి వర్తమాన దేశాలు ఉద్యమం రోడ్డు దాలన్నదే కొంలంబో మహాసభలో వ్యక్తమయిన అతి ముఖ్యమైన అభిప్రాయం అని శ్రీ చావన్ అన్నారు.

నిజమైన వనరులు, వర్తమాన సాంకేతిక సహాయం పొందడం, ఋణగ్రస్తత, వాణిజ్యంలో తగిన భాగస్వామ్యం పట్టగా పీడిత ప్రజల అంశాలపై అభివృద్ధి చెందిన దేశాలతో వర్తమాన దేశాలు చర్చలు జరిపాయని వివరించిన వాజేయ్యం. లాభాల్లో అత్యధిక భాగం అభివృద్ధి చెందిన దేశాలకే దక్కుతుండడంతో బలవంతులు మరింత బలవంతులుగానూ, బలహీనులు మరింత బలహీనులుగానూ పరిగణిస్తున్నారన్నారు.

ప్రవర్ధిత దేశాలతో చర్చలలో ప్రమేయం లేకుండానే వర్తమానదేశాలు ఆర్థికరంగం లోనూ తదితరరంగాల్లోనూపరస్పర సహాయం అందచేసుకోడానికి యత్నించాలని సూచించారు.

ముఖ్యంగా అలీన దేశాల మధ్య పరస్పర ఆధారం అనే భావం మరింత వాస్తవరూపం దాలా లన్నారు.

వర్తమాన దేశాలలో సహకారానికి సంబంధించి భారతదేశం గణనీయమైన దోహదం చేకూర్చిందన్నారు.

అలీన దేశాల మధ్య సమిష్టి స్వావలంబనను వాస్తవీకరిస్తూ కొంలంబో మహాసభ ఈ మౌలిక సూత్రాన్ని ఆమోదించిందన్నారు.

ఆగ్నేయాసియా, పశ్చిమాసియా సమస్యలను ప్రస్తావిస్తూ-

వియత్నాం, లావోస్, కాంబోడియా దేశాల అక్రమణను ప్రగతిశీల జాతీయవాదం సాధించిన మహావిజయాలుగా అభివర్ణించారు.

అర్హతలులేని వైద్యుల గుర్తింపు సమస్య

హైదరాబాదు, నవంబరు 22

విద్యార్హతలులేని వైద్యులను గుర్తించే విషయమై పరిశీలించుటకు రాష్ట్రప్రభుత్వం ఒక నివేదిక కమిటీని నియమించింది.

ఆ కమిటీలో ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా॥ జి. నర్సింగరావు, రిటైర్డ్ సివిల్ సర్జన్ డా॥జి.సి.రామయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా॥ ఎ.పేరిశాస్త్రి ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చంద్రదరరావు (ఎం. ఎల్. ఎ) సభ్యులుగా వున్నారు.

ఈ కమిటీ తన ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

రాష్ట్రంలో ఇలాంటి వైద్యులు దాదాపు 10 వేలమంది వున్నారు. వైద్యవృత్తిని నిర్వహించడానికి వారు ప్రభుత్వ గుర్తింపును కోరుతున్నారు.

ప్రకృతి వైద్య కళాశాల ఉస్మానియా యూనివర్శిటీకి అనుబంధం

ప్రకృతి చికిత్స వైద్య కళాశాల ఉస్మానియా యూనివర్శిటీకి అనుబంధం చేయబడింది.

ప్రస్తుతం ఈ కళాశాల అమీర్‌పేట ప్రకృతి వైద్యశాలకు జత పరచబడి వుంది.

ఈ విషయాన్ని ప్రకృతి వైద్యశాల డాక్టర్ బి. వెంకటరావు తెలియచేస్తూ గాంధేయ పద్ధతిలో వైద్య శిక్షణ ఇస్తున్న ఇలాంటిదికిత్సాశాలదేశంలో ఇదొక్కటేనని, ఇప్పుడు యూనివర్శిటీకి అనుబంధం కావడం వల్ల డిగ్రీకోర్సులు ప్రారంభించ డానికి అవకాశం ఏర్పడిందని తెలిపారు.

వర్ణించారు.

ఆ ప్రాంతంలో శాంతి, పురోగతులు సాధించబడాలంటే అక్కడ సహకార వాతావరణం ఏర్పడాలని శ్రీ చావన్ సూచించారు.

దక్షిణాఫ్రికా దేశాలతో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి యిటీవల జరిపిన పర్యటన ప్రాధాన్యతను వివరించారు. ప్రధాని పర్యటించిన సమయం ఎంతో ప్రధానమైంది. ప్రధాని పర్యటన విముక్తికట్టలు బలపడటానికి ఎంతో దోహదం చేసిందని చెప్పారు.

రొడీషియాపై జె సి ఎ సమావేశాన్ని ప్రస్తావిస్తూ అక్కడ ఏమి జరుగుతుందో వేచి చూద్దామని అన్నారు.

విముక్తి పోరాటాలకు భారత్ తోడ్పాటు పునరుద్ఘాటిస్తూ నమీబియా, జింబాబేలు వలసవాద అధిపత్యంనుండి స్వాతంత్ర్యం పొందాలని అన్నారు.

సోషలిస్టు దేశాలతో స్నేహం

సోషలిస్టు దేశాలతో భారతదేశానికి మంచి స్నేహ సంబంధాలు వున్నాయని చెప్పారు. భారత విదేశాంగ విధానంలో యిది అత్యంత ప్రధాన అంశమని చెప్పారు.

ప్రధానమంత్రి ఈ ఏడాది సోవియట్ యూనియన్, జి. డి. ఆర్ లలో జరిపిన పర్యటన అత్యంత ప్రాధాన్యమైందని అన్నారు.

అమెరికా ఆర్థిక ఆకాశంలో కమ్ముకుంటున్న మాంద్యంమబ్బులు

వాషింగ్టన్, నవంబరు 22

అమెరికా ఆర్థిక ఆకాశంలో మళ్ళీ మాంద్యత మబ్బులు దట్టంగా కమ్ముకుంటున్నాయి.

జాతీయ ఉత్పత్తికి సంబంధించి అమెరికా వాణిజ్య శాఖ అందచేసిన సంఖ్యల వివరాల బట్టి ఈ విషయం స్పష్టంగా తెలుస్తున్నది.

ఈ సంవత్సరం జులై, ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో జాతీయ ఉత్పత్తి పెరుగదలరేటు 3.8 శాతం మాత్రమేనని అది ఈ సంవత్సరం మొదటి మూడు మాసాలతో పోలిస్తే సరిగ్గా 50 శాతం తక్కువని అమెరికా వాణిజ్య శాఖ ఈనెల 18 న ఒక ప్రకటనలో తెలిపింది.

వాణిజ్యశాఖ తెలిపిన ఇతర ఆర్థిక వివరాలు కూడా అస్థే ఆశాజనకంగా లేవు. జులై, ఆగస్టు సెప్టెంబరు మాసాల్లో అమెరికా బడ్జెట్‌లో లోటు 5710 కోట్ల డాలర్ల మేరకు వుంది.

అదే కాలంలో వాణిజ్య లోటు 250 కోట్లు డాలర్లకు పెరిగింది. ప్రభుత్వ ఆర్థిక శాస్త్రవేత్తల అంచనాల మేరకే జులై - సెప్టెంబరు మాసాలలో దేశంలో ద్రవ్యోల్బణం 4.2 శాతం మేరకు ఉంది. ఫలితంగా అమెరికా పౌరుల కొనుగోలు శక్తి బాగా తగ్గిపోయింది.

అయితే అదే సమయంలో వ్యాపారుల ఆదాయాలు 560 కోట్ల డాలర్ల మేరకు పెరిగాయి. (సి. ఎస్. ఎస్.)

కుటుంబ నియంత్రణ లక్ష్యసాధనలో కరీంనగర్ జిల్లా ప్రథమ స్థానం

కరీంనగర్, నవంబర్ 22

కరీంనగర్ జిల్లాలో లక్ష్యాన్ని మించి కుటుంబ నియంత్రణ అవరేషన్లు జరిగాయి. 20 వేల అవరేషన్లు లక్ష్యంకాగా 21,369 అవరేషన్లు నిర్వహించటం ద్వారా కరీంనగర్ జిల్లా ప్రథమస్థానాన్ని సంపాదించింది.

ఎంతో చారిత్రక ప్రాధాన్యతగల కరీంనగర్ జిల్లా క్రమశిక్షణకు సంబంధించి నూతన శకంలో ప్రవేశించిందని కలెక్టర్ శ్రీ జి. పి. రావు సెప్టెంబరు 25 వ తేదీన జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో తెలియచేశారు. అత్యవసరవస్తువుల ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకున్నట్లు కూడా ఆయన తెల్పారు.

ముప్పిడపల్లి శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు అధ్యక్షతన జరిగిన సమీక్ష కమిటి సమావేశంలో జిల్లా సాధించిన అనేక విజయాలను శ్రీ రావు వివరించారు.

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, హుజూరాబాద్, మెట్‌పల్లిలలో సూపర్ బజార్లను ఏర్పాటుచేయటం జరిగిందని, త్వరలోనే విదిపిల్లలో సహకార సూపర్‌బజార్ ఏర్పాటు కానున్నది. అలాగే మంథని, రామగుండిలలో సూపర్‌బజార్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోబడ్డాయి.

జిల్లాలో యింతవరకు 15,604 ఎకరాలు మిగులుభూమి వున్నట్లు ప్రకటించారు. 6714 మందికి 633 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇంటిస్థలాలక్రింద పంచిపెట్టటం జరిగింది. నిజంగా అవసరమున్న వారికే ఇంటిస్థలాలు అందించాయాలేదాఅన్న అంశంపై ప్రతిశాఖ జరపాలని కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి, పార్లమెంట్ సభ్యులు శ్రీ సత్యనారాయణరావులు సూచించారు. వారు యింకా అనేక విలువైన సూచనలను చేశారు.

జిల్లాలో ప్రభుత్వ భూములు శీఘ్రగతిన యింటిమయ త్వరితం చేశారు. కనీస వేతనాల చట్టం అమలును సంబంధించి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్లు, విలేజిడెవలప్‌మెంట్ ఆఫీసర్లతో పాటు పోలీసు శిక్షణా కేంద్రాలు నిర్వహించాలని కార్యక్రమం తీసుకున్నారు

1976 ఎప్రిల్ - జూలై మధ్యకాలంలో సహకార సంఘాలకు 2,33,821 మీటర్ల వస్త్రాలను అందచేయగా 2,01,007 మీటర్లు పంపిణీ చేశారు.

జిల్లాలో కట్టుదాటినపద్ధతిలోవున్న పనులపై ప్రభుత్వ దృష్టికి రాలేదని కలెక్టర్ చెప్పారు.

హాస్టళ్ళలో గల విద్యార్థులకొరకు ఆహార పదార్థాలను, గిరిజన సహకార సంఘాలనుండి కొనుగోలు చేశారు. 12,000 షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు, 2500 షెడ్యూల్డు తెగలకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సరఫరా చేశారు. అలాగే 408 వెనుకబడిన తరగతుల విద్యార్థులకుకూడా పుస్తకాలు అందజేశారు. జిల్లాలో 50 వేల చెట్లను నాటారు. నిరక్షరాస్యత నిర్మూలనపై గ్రామాలలో 100 పాఠశాలలను ప్రారంభించారు.

సమాజంలో వున్న వరకట్న పద్ధతికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేయాలని బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లను ఆదేశించడం జరిగింది. వరకట్నానికి వ్యతిరేకంగా పని చేసేందుకు యువజనులను సమీకరించారు. మూడు జిలాంతర వివాహాల సందర్భంగా రు. 3 వేల సహాయాన్ని అందజేశారు.

పెద్దేళ్లు పనులు, తెగల సహకార సంఘాలకు రు. 23 లక్షల మేరకు రుణాలిచ్చారు. 33 గ్రామాలలోని 180 మంది మహిళలకు ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థద్వారా రు. 44 వేల రుణాలను యిప్పించారు. 12 మంది సన్నకారు హరిజన రైతుల బావులను ఎలక్ట్రిక్ మోటార్లు కొనుగోలు చేసేందుకుగాను సబ్సిడీ పథకం క్రింద రు. 1500 అందజేయటం జరిగింది.

సంక్షేమ కార్యక్రమాల అమలులో అత్యవిశ్వాసంతో ముందుకు సాగుతున్న కరీంనగర్‌జిల్లా సూచన కరంలో ప్రవేశించింది.

శ్రీమతి నిర్మలా రావుచే సిరిసిల్లలో రుణాల పంపిణీ

కరీంనగర్, నవంబరు 22

కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో ప్రియదర్శిని మహిళా మండలి ఆధ్వర్యాన ఈ నెల 18 న ఏర్పాటు చేసిన ఉత్సవంలో వివిధ పథకాల క్రింద మంజూరైన రు. 41,400 ఋణ పత్రాలను జిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి నిర్మలా రావు 30 మంది మహిళలకు అందచేశారు.

మహిళామండలి ఏర్పాటు చేసిన త్రీవీల్ పోటీల్లో గెలుపొందిన వారికి ఆమె బహుమతులు అందచేశారు.

మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మి రాఘవరావు అధ్యక్షత వహించారు.

కుటుంబ నియంత్రణ యేడల శ్రద్ధ వహించాలని శ్రీమతి నిర్మలారావు అన్నారు. వరకట్న వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించాలని జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి శ్రీమతి వజుర్‌స్నీబేగమ్ విజ్ఞప్తి చేశారు. (వి. వి.)

ఎమర్జన్సీ అధికారాల దుర్వినియోగ పరచే ఉద్యోగులపై చర్యలు

కేరళ ప్రభుత్వ హెచ్చరిక

తిరువనంతపురం, నవంబరు 21

అత్యవసరపరిస్థితి అధికారాల దుర్వినియోగం, అవినీతికి సంబంధించి ప్రజల నుండి ఏవైనా ఫిర్యాదులు అందినట్లయితే తీవ్రచర్యలు తీసుకోవడం జరుగుతుందని కేరళప్రభుత్వ అధికారులను హెచ్చరించడం జరిగింది.

ఈనెల 17 న మంత్రివర్గ సమావేశానంతరం రాష్ట్ర హోం మంత్రి శ్రీ కె. కరుణాకరన్ యిక్కడి పత్రికల వారితో మాట్లాడుతూ ఆయన పై విషయం తెలిపారు.

అలాంటి ఫిర్యాదులు ఉత్పన్నం కాకుండా చూచేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.

అత్యవసర పరిస్థితి ఆర్థిక కార్యక్రమం, అమలులో ఎటువంటి అలసత్వం పుండరాదని నిర్ణయించడం జరిగింది ప్రభుత్వ అధీనులకు హాజరుకావడం, అభివృద్ధి కార్యక్రమం నిర్వహణ తదితర విషయాలలో అలసత్వాన్ని అనుమతించడం జరగదు.

1976.77 సంవత్సరాన్ని అభివృద్ధి సంవత్సరంగా కేరళ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇటీవలి మాసాల్లో అమలులోను, క్రమశిక్షణలోను అలసత్వం చోటుచేసుకున్న దృష్ట్యా పిర్యాదులు రావడం ఎక్కువయ్యాయని ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిశీలించి, సామాన్యప్రజలకు, ప్రత్యేకించి బలహీన వర్గాలకు ప్రయోజనం కలిగే పనికాలను చేశాయి.

సత్వరం అమలు చేసేందుకూ, పైళ్ళపై సత్వర నిర్ణయాలు తీసుకొన్నందుకూ, ప్రభుత్వ ఆఫీసులలో హాజరు మెరుగుపరిచేందుకుగాను కఠినమైన ఆదేశాలు యిస్తుందని అది పేర్కొంది.

కార్మికుల న్యాయమైన హక్కులను నిరాకరిస్తూ అత్యవసర పరిస్థితిని దుర్వినియోగం చేయడాన్ని నిరోధించేందుకు గాను ఇంతకు ముందే ఆదేశాలు యివ్వడం జరిగిందని కూడా హోంమంత్రి ప్రకటించారు.

ప్రజలనుండి ప్రభుత్వ అధికారులు ఎటువంటి విధులనైనా నిర్వహించడాన్ని బహిష్కరించేలా చేయడాన్ని ఖచ్చితంగా నిలుపుచేయాలని, దానిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం మరొక ఆదేశాన్ని జారీచేసింది.

ఈనెల 10 న కొచ్చిన్‌లో జరిగిన పాలక ఐక్యసంఘటన సంధాన కమిటీ సమావేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ, ఆర్. యస్. పి., ముస్లింలీగ్, కేరళ కాంగ్రెస్, సి. యస్. పి. లకు చెందిన 22 మంది నాయకులు పాల్గొన్నారు.

ఐక్యసంఘటనలోని పార్టీల మధ్య ఉత్పన్నమైన విభేదాలను సంబంధించిన ఈ సమావేశంలో జరిగిన చర్చలు దోహదం చేశాయి. (పి.యస్.ఎస్.)

ప్రాథమిక హక్కుల జాబితా నుంచి ఆస్తిహక్కు తొలగింపు

ఏలూరు సభలో మంత్రి శేషావతారం ప్రసంగం

ఏలూరు, నవంబరు 20

రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల జాబితానుండి ఆస్తి హక్కును తొలగించాలని, ప్రాథమిక హక్కులంటే, ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యత యివ్వాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వరకాల శేషావతారం నిన్న యిక్కడ నొక్కి చెప్పారు.

ప్రాథమిక హక్కులలో ఆస్తి హక్కు వుండటంవలనకోర్టులద్వారా అనేకచిక్కులు ఎదురవుతాయని, అందువల్ల ఆస్తిహక్కును తొలగించడం తక్షణ కర్తవ్యమని, దేశాభివృద్ధికి కాలానుగుణంగా రాజ్యాంగాన్ని సవరించేటప్పుడు ప్రాథమిక హక్కులను పోటీగా పెట్టాదని ఆయన ఉద్ఘాటించారు.

20 అంశాల ఆర్థికకార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు జరిపించుకోవటానికి అవసరమయిన సమీక్షా కార్యావరణికై కాంగ్రెస్, కమ్యూనిస్టు తదితర కార్యకర్తల సమైక్య కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సభకు సమైక్య కమిటీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొమ్మా రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

రాజ్యాంగ స్వరూపాన్ని మార్చరాదనడం ప్రభుత్వ దృష్టికి రాలేదని కలెక్టర్ చెప్పారు.

రాజ్యాంగం నిర్ణాయక సభకే మార్చే హక్కు వుందిగాని, పార్లమెంటుకు లేదనడం అత్యుదయ శక్తులను అడ్డుకొనడానికి అభివృద్ధి నిరోధకులు సాకులు మాత్రమేనని శ్రీశేషావతారం స్పష్టం చేశారు.

నేడు ప్రజలే పాలకులయినందువలన దేశ సర్వ సంపదలపై ప్రజలకు హక్కు వుంది. ఆస్తిహక్కు జన్మ హక్కు కాదు. భూమిని క్రమంగా దున్నిన వారే ఫలాలను అనుభవించాలి. ఊరి క్షేమం దృష్ట్యా హక్కులు ఏర్పడతాయిగాని వంశపారంపర్యం వుండడానికి వీలులేదు అని మంత్రి అన్నప్పుడు సభికులు హర్షధ్వానాలు చేశారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రసంగిస్తూ కనీస అవసరాలను మనిషికి చేకూరినప్పుడే మనకు పూర్తి స్వాతంత్ర్యం సిద్ధించినట్లు భావించాలని, అందుకు దేశం ప్రగతిని సాధించాలి గనుక ప్రతి ఒక్కరూ అహర్నిశలూ కష్టపడి, క్రమశిక్షణను అలవర్చుకుని, దృఢ సంకల్పంతో ఆర్థిక కార్యక్రమాన్ని చిత్తశుద్ధిగా అమలు పరచాలని కోరారు.

శ్రీ పంకా దివాండ్

రాష్ట్ర కమ్యూనిస్టునాయకులు, శాసన సభ్యులు శ్రీ పంకా సత్యనారాయణ ప్రసంగిస్తూ భారతదేశ భవిష్యత్తు, ప్రజాస్వామ్యమనుగడ ఈనాడు మనదేశం సంపాదించుకున్న పేద ప్రతిష్ఠలన్నీ భూసంస్కరణల అమలుపై ఆధారపడి వున్నవని, భూ పంపకం, ఇళ్ళ స్థలాల పంపకం చాలా మందకొడిగా జరుగుతూవుందని వెనుకబడినామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

ఆర్థిక కార్యక్రమం అమలులో ప్రజానీకం పూర్తిగా భాగస్వాములు కావాలని పట్టుదలతో అమలుజరిపించుకోవాలని, ఈకార్యక్రమాన్ని సంపూర్ణంగా బలపరచి ఉత్పత్తిని పెంచినకార్యకర్తల్ని, వ్యవసాయ కార్మికులను సైన్యప్రభుత్వం దాడిప్రారంభించడం సముచితంకాదన్నారు.

భూ సంస్కరణల, ట్రిబ్యునల్సు పని విధానం సంతృప్తికరంగా లేదని, అప్పీళ్ళు త్వరగా పరిష్కారంయై మిగులు భూమి కలయడ పడటంలేదని, రెండేసి జిల్లాలకు ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడంవల్ల 25 సంవత్సరాలు గడచినా, కేసులు పరిష్కారం కావని పశ్చిమగోదావరికి ఒక ప్రత్యేక ట్రిబ్యునల్ని ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు.

శ్రీయుతులు మదకలప్పస్వామి, మూలే వెంకటనారాయణ, జిల్లా పార్టీ కార్యదర్శి ఇందుకూరి సుబ్బరాజు, ఎ సర్వేశ్వరరావులు ప్రసంగించారు.

సమైక్య కమిటీ కార్యదర్శి శ్రీ అంకం లక్ష్మణరావు తొలిపలుకులు, బాలూకొకమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. వి. సాలది మలి పలుకులతో కార్యక్రమం ముగిసింది.

విజయనగరంలోని 'కీ విలేజి సెంటర్'ను మార్చరాదని విజ్ఞప్తి

విజయనగరం, నవంబరు 20

విజయనగరంలో వున్న "కీ విలేజిసెంటరు"ను మార్చు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ స్థానిక పత్రికారంగం అధికారి మేషన్ సర్వసభ్య సమావేశం ఒక తీర్మానంలో కోరింది.

తీర్మానాన్ని టెలిగ్రామ్‌గా ముఖ్య మంత్రికి పంపారు.

ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సి. గాంధీదాసు యీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి శ్రీ పూసపాటి మాధవ వర్మ అధ్యక్షత వహించారు. సభలో డా॥ సి. ఎస్. ప్రకాశరావు శ్రీ డి. రామానుజం, శ్రీ మొకర అప్పారావు, శ్రీ ఆనల నరసింగరావు, శ్రీ డి. పి. సత్యనారాయణ తదితరులు పశువుల జబ్బులు, ఆస్పత్రులలో మందుల కొరత నివారణకై సూచనలు చేశారు.

శ్రీ పూసపాటి మాధవ వర్మ అధ్యక్షులుగా, శ్రీ సి. ఎస్. ప్రకాశరావు ఉపాధ్యక్షులుగా, శ్రీ జి. రామలింగం కార్యదర్శిగా, శ్రీ ఎ. సాంబశివరావు సహాయ కార్యదర్శిగా, శ్రీ పి. ఎస్. మూర్తిరాజు కోశాధికారిగా మరో 10 మంది కార్యవర్గ సభ్యులుగా నూతన కార్యవర్గం

తూర్పు-పడమర



చక్కని సంగీత ప్రధానమైన సినిమాలు ఈ మధ్య రావడంలేదు.

"తూర్పు-పడమర సినిమా చూడు. నీ అభిప్రాయం మారిపోయింది" "పాటల కోసం ఆ సినిమా మూడు సార్లు చూశాను."

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నంలో అప్రెంటీస్ సివిలియన్ అకామిడేషన్‌లో 15% కోరిన రోస్టు, కల్పట్టుడు ఏరియా డైనేజి మురుగు నీరు పోవు ఏర్పాట్లు చేయుటకు గెరిసన్ ఇంజనీర్ (ప్రాజెక్టు) ఆర్. & బి. విశాఖపట్నం-5 వారికి పెండరు పారములు జారీ చేయుటకు దరఖాస్తులు 1-12-76 నాటికి తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. ఎస్టిమేషన్ మొత్తం రు. 2.50 లక్షలు. వివరాలకు 24-11-76 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి. davp 683(938)76

శ్రద్ధాంజలి



వానిరెడ్డి రంగయ్య

మరణం : 23-11-1975

ఇట్లు,

డా॥ శ్రీమతి పాటిబండ్ల ఆషామహరి (కుమార్తె)

శ్రీ పాటిబండ్ల రాజేంద్రప్రసాద్ (అల్లుడు)

శ్రీమతి వెంకటలక్ష్మమ్మ (భార్య)

శ్రీ వానిరెడ్డి వెంకటపతి,

శ్రీ వానిరెడ్డి నాగేశ్వరరావు (సోదరులు)

శ్రీ వట్టికొండ రామమూర్తి (బావమరది)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల, విద్యుత్ శాఖ, ఇరిగేషన్ సర్కిల్, నెల్లూరు-3

చిట్ టెండరు నోటీసు

నెం. క్యాంపు నెం. 1 తేదీ 5-10-76 కు సవరణ

Nome of work : The work consists of providing positive cut-off for the earth and rock fill dam across river Pennar at Somasila. The cut off shall be

i) Either grouted cut-off with 5 rows of bore holes grouted with suitaable grouting material spaced at 2 metres Staggered length-wise and 2 metres across

OR

ii) (a) two diaphragm walls 600 mm. thick with plastic concrete (clay, cement, sodium, silicate, aggregate etc.,) spaced at a distance of 2 metres and to be keyed into the bed rock.

(b) Grouting in between space of 2 metres of diaphragm if found necessary

పై పనికి పిలువబడిన టెండర్లు ఈ క్రింది విధముగా సవరించబడినవి.

1. టెండరు తేది	30-11-76 సాయంత్రము 3 గంటల వరకు
2. దరఖాస్తు తీసుకొనుట లభ్యత తేది	23-11-76 సాయంత్రము 5 గంటల వరకు
3. టెండరు షెడ్యూల్సు అభ్యమగు కాలము	15-11-76 నుండి 23-11-76 వరకు కార్యాలయము పనిచేయు వేళలలో

(సం.) కె. వి. రామమోహన్
సూపరింటెండింగ్ ఇంజనీరు, ఐ॥ అండ్ పి. డి.
నెల్లూరు సర్కిల్, నెల్లూరు

DIPR 1894/76

రేడియో

బుధవారం నవంబరు 24
శక 1898 .. మార్గశిర్ష 3

హైదరాబాదు-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.10భక్తిరంజని: 7.15 జానపద గేయాలు; 7.30 చిత్రసీమ; 8.30 డి. సరోజ : గానం: 9.00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నతపాఠశాలలకు:12.05 ప్రాథమిక పాఠశాలలకు; 1.00 చిత్రసీమ; 2.10 ఉన్నతపాఠశాలలకు; 2.30ప్రసారసమాప్తి.

ప్రసారము III

5.30 సంగీతశిక్షణ (విజయవాడ నుండి); 5.45 డి. సరోజ : గానం: 8.00 మీరు కోరిన పాటలు; 8.30 ప్రసంగం; 8.45 లలిత సంగీతం; 9.30 వాద్యగోష్ఠి; 9.45 విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు - పత్రికా కార్యక్రమం; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తిగేయం; 6.15 భక్తిరంజని; 7.15 జానపదగేయాలు; 7.45 చిత్రతరంగిణి; 8.30 రుద్రరాజు సుబ్బరాజు: గానం; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 రుద్రరాజు సుబ్బరాజు : గానం; 1.05 చిత్రతరంగిణి;2.10 ఉన్నతపాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంగీత శిక్షణ; (సీనియర్లకు; 8.00 సాహితీ స్రవంతి : పి. సత్యవతి: కథానిక - కవితలు - కృష్ణభగవాన్; 8.15 వదండి ముందుకు- వరిపయాలలో హరిజన కార్యక్రమం; 8.30 వాద్యబృందం; 9.15 ఆంగ్లం; 9.45 విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలు- పత్రికా కార్యక్రమం-పట్టినుండి మాణిక్యం, సమర్పణ; బలవంతరావు; 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

ప్రసారము I

6.00 వందేమాతరం, శుభోదయం; 6.05 భక్తిరంజని, 9.00 ప్రత్యేక ప్రకటనలు, సినిమా పాటలు.

ప్రసారము II

12.05 మధుమంజరి, 1.00 డి. కె. పట్టమ్మాళ్ : గానం.

ప్రసారము III

5.45 నిలయ విద్వాంసుల వాద్యగోష్ఠి; 8.00 మనోరంజని; 9.30 ద్వారం వెంకటస్వామి నాయుడు : వయోలిన్; 9.45 విద్యా సాంకేతిక శాస్త్రాలు- పత్రికా కార్యక్రమం; 10.30వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

కడప

ప్రసారము .

6.00 వందేమాతరం, సుప్రభాతం; 7.30 కర్ణాటక సంగీతం - ఆర్. కె. శ్రీకంఠన్: గానం; 8.30 చిత్రమంజరి - శ్రీకృష్ణ పాండవీయం, సీతారామ కల్యాణం, సారంగధర, స్వర్ణసుందరి, రాజీపన్న ప్రభ, సిరిగురామిడు, పెళ్ళికానుక,ప్రతిజ్ఞాపాలన.

ప్రసారము II

12.05 సంగీతామృతం; 1.00 చిత్రలహరి - భట్టివిక్రమార్క, దసరాబుల్లోడు, గాలిమేడలు, మనుషులంతా ఒక్కటే, అంటులేని కథ.

ప్రసారము III

5.45 చిత్రమాల - తిక్కశంకరయ్య నుండి; 9.30 జనాభా విషయాల కేంద్రం - రూపకం, సమర్పణ : ఆర్. ఎ. పద్మనాభరావు.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మార్కెట్ ధరలు

విజయవాడ, నవంబరు 22

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 20-11-76 నాటి లోక్ ధరలు (క్వింటాల్‌కు సంచి ఖర్చులు, పన్నులు మినహా)

ధాన్యం

	పమురు	అమ్మకపు
విజయవాడ	106-67	92-00

బియ్యం

విజయవాడ	184-00	173-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	180-00	235-00
రాజమండ్రి	180-00	240-00
గుంటూరు	180-00	240-00
	పెసలు	శనగలు
విజయవాడ	144-00	135-00
రాజమండ్రి	150-00	—
గుంటూరు	140-00	130-00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	710-00
నంద్యాల	300-00	680-00

ధనియాలు

విజయవాడ	875-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	427-50	376-50
కడప	—	—

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	575-00	450-00

ప్రత్తి

	పారం	లక్ష్మి
బోని	—	—
పామర్రు	—	—

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	470-00	410-00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	825-00	950-00
పాలకొల్లు	600-00	800-00

బంగారం-వెండి

బంగారం స్టాండర్డు 10 గ్రాములు	551-00
వెండి స్పాట్ (కిలో)	1196-00

పార్టీ పత్రికల పాత్ర

(2వ పేజీ తరువాయి)

ప్రస్తుతం వారపత్రికగా వెలువడుతూవుంది. దినపత్రికగా ముద్రించడానికి ప్రయత్నాలు జరుగుతూ వున్నాయి. ప్రస్తుత సర్క్యులేషన్ అక్షా 30 వేలు అవంతే కేంద్ర ప్రచురణతో పాటు ప్రాంతీయ ప్రచురణలు కూడా వెలువడుతున్నాయి. సర్క్యులేషన్‌లో సగభాగం వ్యాపార కేంద్రాల ద్వారా విక్రయింపబడుతూవుంది. మిగతా సగభాగం పత్రికలు పార్టీకి చెందిన క్రియాశీల కార్యకర్తలు విక్రయిస్తూ వున్నారు.

పై అంశాలను పరిశీలిస్తే కమ్యూనిస్టు పత్రికల విప్లవాత్మకమైన లక్ష్యాలు, అవి నిర్వహిస్తూ వున్న చారిత్రాత్మకమైన కర్తవ్యాలు బోధపడుతూ వున్నాయి. అంతేగాక పార్టీ పత్రికలను దృఢ దీక్షతో కాపాడుకుంటూ, వాటిని ప్రజా పత్రికలుగా రూపొందించడంలో వివిధ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన క్రియాశీల కార్యకర్తలు దీక్షతో సల్పుతున్న కృషి కూడా మనకు బోధపడుతుంది.

బూర్జువా వ్యవస్థ కంటే సోషలిస్టు వ్యవస్థ వేయిరెట్లు ఉత్కృష్టమైనదని, ఏ దేశ ప్రజలైనా బూర్జువా వ్యవస్థ నుండి శాశ్వతంగా బయటపడినపుడే సుఖప్రదమైన, చైతన్యవంతమైన జీవితం గడపగలరని, మానవత్వం, మానవ విలువలు విలసిల్లగలవని చరిత్ర రుజువు చేస్తూ వుంది.

ఏ దేశంలోనైనా శక్తి వంతమైన కమ్యూనిస్టుపార్టీ సర్వడి అత్యంత విస్తృత ప్రాతిపదికపై జాతీయ ప్రజాతంత్ర శక్తుల ఐక్య సంఘటన రూపొందే. బూర్జువా శక్తులను దౌల్లా గొట్టి జఘన్య పద్ధతిద్వారానే ప్రజాతంత్ర శక్తులను విజయం చేకూరుతుంది. విప్లవాత్మకమైన ఈ పోరాటంలో పార్టీ పత్రికలు అత్యంత ప్రాముఖ్యతగల పాత్రను నిర్వహిస్తాయని ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ అనుభవంవల్ల బోధపడుతుంది. అందుచేతనే తమ లక్ష్యసాధనకు ప్రధాన అయుధాలైన పార్టీ పత్రికల సర్క్యులేషన్ పెంపుదలకు పార్టీ సభ్యులు విధిగా కృషి సల్పవలసి వుంది.

మన రాష్ట్ర పార్టీ యిచ్చిన పిలుపు అందుకొని, తెలుగు దేశంలో నూతన సామాజిక వ్యవస్థకోసం అవిరళంగా కృషి సల్పుతూ వున్న కమ్యూనిస్టుపార్టీ పత్రికల సర్క్యులేషన్ పెంపుదలకొరకు పార్టీ యంత్రాంగమంతా చురుకుగా కదలి పని చేయవలసి వుంది.

కేరళలో స్మగ్లింగ్ ముఠాలు తుడిచివేత

కోజికోడ్, నవంబర్ 21

స్మగ్లింగ్ కార్యకలాపాల నిరోధానికి అంతరంగిక భద్రతా చర్యల్ని వర్తింపచేసిన తరువాత కేరళతీరంలో ఇంచుమించు అన్ని ముఖ్యమైన స్మగ్లింగ్ ముఠాలుతుడిచిపెట్టబడి 90 శాతం స్మగ్లర్లను నిర్బంధించడం జరిగిందని కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు (కొచ్చిన్) శ్రీ ఎస్. వెంకట్రామ అయ్యర్ తెలియచేశారు.

ఎక్కువ సంఖ్యలో వాహనాలు, నౌకలు, కస్టమ్స్ విభాగాలను ప్రవేశపెట్టడంద్వారా స్మగ్లింగ్ వ్యతిరేకకార్యక్రమం ముమ్మరం చేయబడిందని ఆయన అన్నారు.

అంతేగాకుండా సముద్రతీరంలో గస్తీలు కోస్టల్ పైన తనిఖీ చేసే బృందాలు, ప్రత్యేక నిఘా విభాగాలు ఏర్పాటు చేయడం కూడా జరిగిందని తెలిపారు.

కొచ్చిన్ హార్బర్ ప్రాంతంలో విదేశీ వస్తువుని స్వాధీనం ఎక్కువ జరిగినప్పటికీ మలబార్ తీరం గత మూడు పంచవత్సరాల తస్కరం పుందని అన్నారు.

కొచ్చిన్ హార్బర్ ప్రాంతంలో 1973 లో రు. 7, లక్షల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకోగా 2976 లో రు. 16.2 లక్షలకు పెరిగిందని అన్నారు. అయితే మలబార్ తీరం పొడవునా 1974 లో రు. 50 లక్షల వస్తువుల స్వాధీనంగా 1926 లో రు. లక్షల లోపుగా స్వాధీనం చేసుకోవటం జరిగిందని తెలిపారు.

కొచ్చిన్ కలెక్టరేట్‌కు ఎగుమతులు, దిగుమతుల సుంకంద్వారా వచ్చే ఆదాయం 1972-73 లో రు. 19 కోట్లు వుండగా 1975-76 కు రు. 26 కోట్లకు పెరిగిందని చెప్పారు.

కేరళ నుండి సెంట్రల్ ఎక్సైజ్ ఆదాయం కూడా 1970-71 లో రు. 98 కోట్ల నుండి 1975-76 లో రు. 151 కోట్లకు పెంపుదల జరిగిందని తెలియచేశారు.

గ్రామీణ అభివృద్ధి నిర్వహణపై శిక్షణ

బెంగుళూరు, నవంబర్ 21

గ్రామీణ అభివృద్ధి నిర్వహణపై ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జిల్లా అదికారులకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంటు బెంగుళూరులో ఒక వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 20 మంది జిల్లా అధికారులు పాల్గొంటున్నారు.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన గ్రామీణ అభివృద్ధి విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది.

అందానికి, ఆనందానికి ఉపయోగించే అనేక రంగులలో సరికొత్త డిజైనులలో మీకు మెచ్చే దాంబే డైయింగ్, గ్వాలియర్ రేయాండ్స్, డిగ్జామ్, అంబికా. సుభాష్ ఇ. సి. యం. మొదలగు మిల్లుల టెరీస్, టెరిపూర్, టెరికాటన్, సూటింగులు. షర్టింగులకు మా ప్రత్యేక జాంబ్స్ షో రూమ్‌కు దయచేసి మీ డబ్బును ఆదా చేసుకోండి.

ప్రిన్స్ షో రూమ్



బీ సెంటురోడ్, విజయవాడ-2
ఫోన్: 77801

విదేశ పర్యటన

శ్రీ డి. ఏసుదాసు,
యమ్. ఎ. హెచ్. డి. సి.
స్పెషల్ కేటగిరీ డిప్యూటీ రిజిస్ట్రార్,
పర్సన్-ఇన్-చార్జి,
కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్,
మచిలీపట్నం.

డి. 14-1-76 న మద్రాసు నుండి బయలుదేరి థాయిలాండ్, తైవాన్, సౌత్ కొరియా, హాంగ్‌కాంగ్, మలేషియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, జపాన్ మరియు సింగపూర్ మొదలగు దేశములలో పర్యటన పెట్టుచున్న శుభ సందర్భమున వారి పర్యటన జయప్రదం కావాలని హృదయ పూర్వకంగా కాంక్షించు చున్నాము.

ఇట్లు
ది ఖమ్మంజిల్లా
కేంద్ర సహకార బ్యాంక్
ఉద్యోగుల అసోసియేషన్, ఖమ్మం

మచ్చుటయిన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్

చదవండి! చదివించండి!!

తెలుగు భాషాప్రియులకు అక్షరనీరాజనంగా వెలువడింది

మహా మహోపాధ్యాయ గిడుగు రామమూర్తి గారి

ఆంధ్ర పండిత విషక్కుల భాషాభేషజం

వ్యావహారిక భాషమీద, ప్రయోగాలమీద, నాటి 'దుర్వార పాండిత్య ఘుండీ' సాగించిన అవ్యవకటిత యుద్ధానికి వ్యావహారిక భాషాసమర్థనమని ప్రతిపాదన

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,

చంద్రం బిల్డింగ్స్ - విజయవాడ - 520004

ఎడతెగని జనసందోహంతో నడుస్తూంది

పిన్నలు, పెద్దలు వేనోళ్ళ ప్రశంసిస్తున్న ప్రదర్శనలు

నేడే చూడండి!

నేషనల్ సర్కస్

[ఫోన్ : 74276]

విజయవాడ పి.డబ్ల్యు.డి. గ్రౌండ్సులో

రోజూ 2 ఆటలు సా॥ 6-30, రాత్రి 9-30 గం॥లకు ప్రదర్శన, ఆదివారం మధ్యాహ్నం 3 గం॥లకు మ్యాటినీకలదు.

అమ్మాయిలుచేసే ప్రతి న్యాకెన్సుపీటు: మా సర్వాశిమించిన పనులుగా పెద్దపులి, ఎలుగుబంటి మొదలగు ప్రదర్శనలు; జీపు, మోటారు సైకిళ్ళు ఎదురెదురుగా ఒకేసారి జంపుచేయుట మొదలుగాగల ఉత్కంఠ కలిగించే క్రొత్త ఐటములలో కొన్ని మాత్రమే

రేట్లు

డ్రెస్ సర్కిల్ రు 5/-
1. వ తరగతి రు 4/-
2. వ తరగతి రు. 3/-
గ్యాలరీ : రు. 1-50

ప్రతి రోజూ ఉ॥ 9 గం. నుండి మధ్యాహ్నం 12 గం. వరకు మొదటి రెండు తరగతులకు సర్కస్‌పద్ద అడ్వాన్సుబుకింగ్ కలదు

SUVARNA

మేల్కొనండి!

అవును, మేల్కొని చుట్టూరా చూడండి. మీ వీధిలోని మీ స్నేహితుల్ని ఇరుగు పొరుగు వారిని, మీరు పనిచేసే చోట పనిచేస్తున్న వారిని అడగండి. ఎక్కడైనా మీకు ఒక్కరూ మా స్కీములలో సభ్యులుకావాలని కనిపించరు. ఎందుకూ అక్షలాది ప్రజలింతకు ముందే మా స్కీములలో చేరారు కనుక. మీ వంటి వారు ఎవరో కొంది మంది మాత్రమే మా సభ్యులు కాలేదు.

మేల్కొనండి!

ఇది విచిత్రం కాదా? మీ బిడ్డల కోసం, మీ తుదిలిల సభ్యుల కోసం, తండ్రుల కోసం, మీ కోసం, మీరు డబ్బు దాచారు.

మీరు డబ్బు నిల్వచేసుకొనడానికి, బహుమతులు గెలవడానికి

గుజరాత్ సేవింగ్స్ స్కీములో

అపూర్వమైన పథకాలు.

మా బాలాజీ గ్రూప్‌లో

మీరు ఎలా సొమ్ము దాచుకొంటూ బహుమతులు గెలవగలరు ?

దీనికేమంత కష్టంలేదు. మొదటి నెల మీరు రు. 23— చందాలు 12 నెలలకు నెలకు రు. 19 వంతున, 23 వ నెలలో రు. 10 పెట్టుబడి పెట్టారు.

సభ్యులందరకు చేరగానే
16 అం॥ హ్యాండ్‌బ్యాగ్ ఉచితం

స్కీము పనిచేసే విధానం యిది :

బాలాజీ రివండబుల్ గడువు 50 నెలల పాటు నడుస్తుంది. ఈ వ్యవధిలో ప్రతి నెలా మొదటి నెల నుంచి 50 నెలలు క్రమంగా నెల ఆఖరు ఆదివారంలో డ్రాలు జరుగుతాయి.

మీరు కావలసినన్ని ప్రాన్ బుక్కులు కొనవచ్చు. ప్రాన్ బుక్కులు కొన్నవారం దరూ నెలాఖరున మొదటి డ్రాలోనూ, 49 ఇతర డ్రాలలోను పాల్గొంటారు. కాగా మీకు 61000 అంతకు మించిన బహుమతులు అక్షలలో గెలవడానికి 50 నుంచి నుంచి అవకాశాలుంటాయి.

గుజరాత్ సేవింగ్స్

ఆంధ్ర మెయిన్ ఆఫీసులు :

★ కోటవారి బిల్డింగ్స్, బీసెంట్ రోడ్, గాంధీనగరం, విజయవాడ—3.

★ 5—1—751, క్యాయ స్ట్రీట్, కోఠి, న్యూఆక్టోహాల్ ఎదుట, టెలిఫోను : 53706. హైదరాబాద్—500001.

★ 46—22—5, స్టేషన్ రోడ్డు, వైజాగ్—4.

★ డాక్టర్ సుబేదార్స్ క్లినిక్ పైన, గాంధి చౌక్, విజాయవాడ.

★ 1—6—51, మార్కెట్ రోడ్డు, నియర్ క్లాక్‌టవర్, జగిత్యాల, కరీంనగరి జిల్లా.

మీ బహుమతులు చూడండి

1,00,000 1,00,000 1,00,000
2,00,000 2,00,000 2,00,000

ఒక బహుమతి	రు. 50,000
రెండవ బహుమతులు	రు. 25,000
రెండు బహుమతులు	రు. 18,000

మరియు 61,000 ఇంకా అంతకు మించినవి కలవు.

బాధ్యతలేకుండా భాగ్యవంతులుకండి !

నేను
రు. 23 — మొదటి వాయిదా చందాకట్టుతున్నాను
లేదా స్పెషల్ డోసుగా రు 30 — మినహాయించుకొని
రు. 432 చందాకట్టుతున్నాను.
పేరు : —
చిరునామా : —
లక్కీ నెంబరు ప్రాన్ బుక్కు 16అం॥ హ్యాండ్‌బ్యాగ్ పంపే ఏర్పాటు చెయ్యండి.

బ్రాంచీలు

అనంత్ లాడ్జి బిల్డింగ్, హనుమకొండ చౌరస్తా, వరంగల్ జిల్లా, 36—39, చంద్రలోక్ బిల్డింగ్, 111, సరోజినీదేవి రోడ్డు, కొరమాండల్ ఎదుట, సికింద్రాబాద్—3, టెలిఫోన్ : 72659, 3199, సుభాష్‌రోడ్డు సంతోషి స్వీట్సు, ఎదుట, సికిందరాబాద్—3, 3—4—577, బోర్డు ఆఫ్ రెవిన్యూ (ఎక్సయిజు ఎదుట, నారాయణగూడ, హైదరాబాద్—29, టెలిఫోను : 34405 జయప్రద ఏజన్సీ, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి—3, దయాల్ అండ్ కో ఏలూరు, భవాని బ్రెడర్స్, క్లాంక్ రోడ్డు, నెల్లూరు. హెచ్. ఒ. 518. కల్యాణేవిరోడ్డు, బొంబాయి—400002, టెలిఫోన్స్ : 310605, 310533.

బ్రాంచీలు ఇండియా అంతటా కలవు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : పి. రామచంద్రరావు. ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 1138/57